# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 27 నవంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 12


# అంబేద్కర్ అందరివాడు

- అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ సభలో మంత్రి సీతక్క



**మంగపేట, నవంబర్26 (నినాదం న్యూస్) :** అంబేద్కర్ అందరివాడని, అంబేద్కర్ స్ఫూర్తితో అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో తెలంగాణా సెంటర్ లో అంబేద్కర్ యువజన సంఘం మంగపేట కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి సీతక్క మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలనే అణగారిన వర్గాలకు అన్ని హక్కులు లభించాయని అన్నారు . అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహానికి, ఆదివాసీ ఉద్యమకారుడు కొమురం భీమ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపన కార్యక్రమాలలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో అంబేద్కర్ యువజన సంఘం, కాంగ్రెస్ పార్టీ, పలు దళిత సంఘాలకు చెందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకుల పాల్గొన్నారు.

# సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**భీమదేవరపల్లి నవంబర్ 26 (నినాదం న్యూస్) :** సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే )లో పేర్కొన్న అన్ని వివరాలను ఎన్యుమరేటర్ సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు జాగ్రత్తగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల ను ఎన్యుమరేటర్ల సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్ చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. సర్వే వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వే వివరాలను నమోదు చేస్తున్నారని, ఇప్పుడు వరకు ఎన్ని పూర్తి చేశారని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్లైన్లో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ సర్వే వివరాలను నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా పకడ్బందీగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేయాలన్నారు. ఇచ్చిన సర్వే వివరాలతో కూడిన పత్రాలు, ఆన్లైన్లో నమోదు చేసిన వాటి సంఖ్యను సరిచూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి



**మహేశ్వరం, నవంబర్ 26 (నినాదం న్యూస్) :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హైదరాబాద్ సీపీ సివి ఆనంద్, పోలీస్ కమిషనర్ విశ్వప్రసాద్, అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ రాహుల్ హెగ్డే ఆదేశం మేరకు ట్రాఫిక్ సిఐ రవికుమార్, ఏసిపి శంకర్ రాజు అన్నారు. మంగళవారం శ్రీచైతన్య స్కూల్లో వారు ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా తల్లి దండ్రులు అవగాహన కల్పించాలన్నారు. మైనర్ డ్రైవింగ్ సెల్ ఫోన్ డ్రైవింగ్ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రహదారి భద్రత నియమలపై అవగాహన కల్పించారు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ట్రాఫిక్ పోలీస్ సేవలు భినందనీయమన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లనే యాక్సిడెంట్లు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య



**భీమదేవరపల్లి నవంబర్ 26 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు లోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలో అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అధికారులను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతినిధులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులకు పాఠం చెబుతుండగా కలెక్టర్ పాఠ్యాంశ బోధన తీరును పరిశీలించారు. పాఠశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ముల్కనూర్ లోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ పాఠశాలో వివిధ అభివృద్ధి పనులు, వసతుల కల్పన నిమిత్తం రూ. 30 లక్షల ను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులలో విద్యుత్ పనులు పూర్తయ్యాయని, టాయిలెట్స్ మరమ్మతు పనులు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. ఫ్లోరింగ్ పనులు నడుస్తున్నాయని అన్నారు. పాఠశాలలో కొనసాగుతున్న ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన వచ్చేనెల నాటికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనం వండుతున్న కిచెన్ షెడ్ కు సంబంధించి మిగిలి ఉన్న ఫ్లాట్ ఫాం పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో హ్యాండ్ వాష్ ఏరియా, తదితర పనులను కూడా వచ్చే పది రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రమాణాల ప్రకారం పౌష్టికాహారం నాణ్యతతో అందిస్తున్నారా లేదా అని తనిఖీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో పౌష్టిక ఆహారం అందుతుందా లేదా అనేందుకు జిల్లా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కమిటీని నియమించినట్లు చెప్పారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో భోజనం అందిస్తున్నారా లేదా అనేది పరిశీలించినట్లు పేర్కొన్నారు. మెనూ ప్రకారం అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని పరిశీలించేందుకు ఒక్కో మండల స్థాయి అధికారికి మూడు నాలుగు పాఠశాలలను కేటాయించినట్లు తెలిపారు. అధికారుల కేటాయించిన విధంగా మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని తనిఖీ చేసేందుకు బాధ్యతలను అప్పగించినట్లు చెప్పారు. రెగ్యులర్ గా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సామాజిక ఆర్థిక సర్వే డేటా ఎంట్రీ కేంద్రాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించినట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని మండ లాల్లో డేటా ఎంట్రీ ప్రక్రియ మొదలైంద న్నారు. సర్వే వివరాల డేటా ఎంట్రీ కూడా ఆరు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్..**

ముల్కనూరులోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ కళాశాలలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ ప్రావిణ్య మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వాసంతి, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఏఈ వినయ్, పాఠశాల ప్రిన్సిపల్ ఎండి రెహమాన్ ముజీబ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్‌తో కాంగ్రెస్‌కి దిమ్మ తిరగాలి

- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్) :** ఈనెల 29న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో జరగనున్న దీక్ష దివస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేసి కాంగ్రెస్ పార్టీకి దిమ్మ తిరిగేలా చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ సన్నాహక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దీక్షా దివాస్ సందర్భంగా కరీంనగర్ కి వచ్చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఘన స్వాగతం పలకాలి అన్నారు. దీక్షా దివస్ కార్యక్రమాన్ని కూడా ప్రతి నియోజకవర్గం నుంచి వేల సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు హాజరై ఉద్యమాలకు కరీంనగర్ ఊపిరి పోస్తుందని నిరూపించాలన్నారు. తెలంగాణ ప్రజలు మరోసారి కాంగ్రెస్ పాలనలో ఇంకా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై మరో ఉద్యమం కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చెర్మన్ బండ ప్రకాశ్, మాజీ మంత్రి గంగుల కమలాకర్, జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణరావు, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ కనుమల్ల విజయ, బండ శ్రీనివాస్ హుజురాబాద్ నాయకులూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద గోల్కొండలో జన కళ్యాణ్ దివాస్



**శంషాబాద్ నినాదం ప్రతినిధి, నవంబర్ 26 :** బహుజన్ సమాజ్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ గ్రామంలో జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు పాల్గొని బహుజనుల అభివృద్ధికై మహనీయుల ఆశయా సాధనకు దిక్సూచి మాన్యశ్రీ కాన్సీరం నిర్మాణం చేసినటువంటి బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేస్తూ మాయావతి నాయకత్వం బలపరచాలని కోరుతూ గ్రామ గ్రామాన బీఎస్పీ పార్టీ సభ్యత్వంతో పాటు విరాళాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి ప్రవీణ్ కుమార్,అసెంబ్లీ అధ్యక్షులు మల్లగల్ల యాదగిరి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి యాపచెట్టు యాదగిరి,అసెంబ్లీ నాయకులు దేశపాగరవితేజ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మచ్చ మహేందర్, అసెంబ్లీ కోశాధికారి బంగరిగళ్ళ మహేందర్,మంచాల మండల అధ్యక్షులు నల్ల శివకుమార్, పాల్గొన్నారు..

## డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి

**- కార్పొరేటర్ శ్రావణ్**



**అల్వాల్, నవంబర్ 26 (నినాదం న్యూస్) :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని బలరాం నగర్ లో దాదాపు 28 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని బలరాం నగర్ మొదటి వీధి, విజయ డైగ్నోస్టిక్స్ ఎదురు సందుల్లో వర్షం పడినప్పుడు నీళ్లు నిలవడం జరుగుతోంది. స్థానికులు, బలరాం నగర్ అసోసియేషన్ వారు ఈ సమస్యను నా దృష్టికి తీసుకు రావడం తో వెంటనే నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు, సీసీ రోడ్లు శాంక్షన్ చేయించి పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు.అదే విధంగా బాలరాంనగర్ లో అర్జున్ అపార్ట్మెంట్స్ వద్ద నాలా డిసైలటింగ్, మాన్ హోల్ రిపేర్ పనులను జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు.ఈ కార్యక్రమం లో అధికారులు ఏ.ఈ నవీన్, నాగార్జున, రమేష్ కాలనీ సభ్యులు మండలి రధ కృష్ణ యాదవ, గోపాల్ సింగి, అడ్వాయిట్ కుమార్, క్రాంతి, స్వామి, రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం.. ప్రజా పాలన విజయోత్సవాలు

- **ఉపాధి హామీ పనుల జాతర**
- **మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్**



**గరిడేపల్లి, నవంబర్ 26(నినాదం న్యూస్) :** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం, ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరై మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నాటికి 75 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా రాజ్యాంగ పీఠిక ప్లెడ్జ్ ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనుల జాతర నిర్వహించమని,డిసెంబరు 1 నుంచి 9 వరకు జరిగే ప్రజాపాలన విజయోత్సవాలు జరగనున్నాయ



న్నారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ జాతరను నిర్వహించి ఇందులో చేపట్టిన పనులను వచ్చే మార్చి 31లోగా పూర్తి చేయనున్నామ న్నారు.ఇందిరా మహిళా శక్తి,ఉపాధి భరోసా,పొలంబాట,వనమహోత్సవం,జలనిధి,రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పథకాల కింద ఆయా గ్రామాల్లో అవసరమైన పనులు ఈ జాతరలో భాగంగా చేపడతామన్నారు.అలాగే రూఫ్ వాటర్ హార్వెస్ట్రక్చర్ కు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ ఆశ రమేష్,తహసిల్దార్ కవిత,ఎంపీడీవో ఆర్.సరోజ,ఏపీఓ ఆర్.సురేష్,టెక్నికల్ అసిస్టెంట్ శిరీష,పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు,మండల ఆఫీస్ గ్రామపంచాయతీ,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి భారత రాజ్యాంగం రక్ష

- **అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**
- **అంబేద్కర్కు ఘన నివాళులర్పించిన అంబేద్కర్ సంఘం నాయకులు**
- **ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**

**హుస్నాబాద్ నవంబర్ 26 (నినాదం న్యూస్):** ప్రజాస్వామ్యానికి డాక్టర్ బాబాసాహెబ్ రచించిన భారత రాజ్యాంగం రక్ష అని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు.భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నవంబర్ 26 మంగళవారం నాటికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం రాజ్యాంగ పరిరక్షణ యాత్రను నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
భీమదేవరపల్లి మండల కేంద్రమైన ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,అంబేద్కర్ సంఘం నాయకులు,అంబేద్కర్ వాదులు,మేధావులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం పునాది,రక్ష అన్నారు.భారత దేశ ప్రజల, సంక్షేమం కోసం, దేశ భవిష్యత్తు కోసం,ప్రపంచ ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగాలన్నింటిని క్షుణ్ణంగా చదివి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించారన్నారు.ఈ రాజ్యాంగం1949 నవంబర్ 26 న ఆమోదం పొందిందన్నారు. ఆ రోజు నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 26న దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నమన్నారు. భారతదేశంలో విభిన్న మతాలు,విభిన్న సంస్కృతుల ఐక్యతను పెంపొందిస్తూ ఎలాంటి వివక్షకు తావు లేకుండా ప్రతీ పౌరుడికి అన్ని రంగాల్లో స్వేచ్ఛ,సమానత్వం,హక్కులు, సామాజిక న్యాయం, కల్పించబడుతున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమే అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శాసనసభ, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు రాజ్యాంగం ద్వారా అమలు చేయబడుతున్నాయన్నారు. భారత్ రాజ్యాంగ



రూపకల్పన పూర్తి ఘనత భారత రాజ్యాంగం పితామహుడు, మహోన్నత మహనీయుడు అంబేద్కర్ కు చెందుతుందన్నారు.75 సంవత్సరాలు పూర్తి చేసుకుని దేశంలో ని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షల అనుగుణంగా ఉన్నప్పటికీ కొందరు మనువాద,బూర్జనాయకులు, రాజ్యాంగం ద్వారా పదవులు పొంది రాజ్యాంగాన్ని మారుస్తామనిబహిరంగ ప్రకటనలు చేస్తున్నారన్నారు.వీరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతినిదేశంలోనే కాకుండా,ప్రపంచ దేశాలలో కణంగా జయంతి ఉత్సవాలు జరుపుతున్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతఅందరిది అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, మాజీ జెడ్పిసి వంగ రవీందర్ జిల్లా అధికార ప్రతినిధి తూముల సదానందం,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శులు కండె సుధాకర్,తోందూరి ఎల్లన్న బహుజన్,వంగర మాజీ సర్పంచ్ కండెరమేష్,సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాక రమేష్,హుస్నాబాద్ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు రేనుకుంట్ల బిక్షపతి,మాడుగుల అశోక్,మాజీ సర్పంచ్ కొమురయ్య, సీనియర్ నాయకులు చెప్యాల ప్రభాకర్, దేగల సారయ్య,మేకల చేరాలు ఊసకోయిల ప్రకాష్, గజ్జెల రమేష్,కొలుగూరి రాజు, కండె సంజీవ్,చక్రపాణి, మాడి శెట్టి కుమార్ స్వామి, మాణిక్య పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి ఐలయ్య, ఆశీర్వాదం, జగన్,అరవింద్, చిన్న కొమురయ్య ఉప్పుల కుమార్ స్వామి,బొల్లంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేటు లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- **రాజేంద్రనగర్ డివిజనల్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ స్పెషల్ డ్రైవ్**
- **నంబర్ ప్లేట్లు లేని 17 వాహనాలు సీజ్**

**చేవెళ్ల నవంబర్ 26( నినాదం న్యూస్) :** మైనర్ లు వాహనాలు నడుపవద్దు అని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి ఏ బాలాజీ అన్నారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ డివిజన్ ఏసిపి ఏ. బాలాజీ,చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యస్. వెంకటేశం సిబ్బందితో కలిసి చేవెళ్ల పట్టణకేంద్రంలో ఉన్న హనుమాన్ టెంపుల్ వద్ద శంకరపల్లి రోడ్ లో నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ



నెంబర్ ప్లేట్ లేనటువంటి 17 వాహనాలను సీజ్ చేశామున్నారు. మైనర్లు వాహనం నడపకూడదని,ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదు అని సూచించారు. మైనర్లు ఒకవేళ వాహనం నడిపితే నడిపిన వారితో పాటు వాహన యజమానుల పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.కారులో ప్రయాణించేవారు కచ్చితంగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని వాహనాన్ని నిబంధనల మేరకు వేగం అదుపులో ఉంచుకొని నడపాలన్నారు.రోడ్డుపై ఇష్టం వచ్చినట్లు వాహనాలను నడిపి తోటి వారికి ఇబ్బందులు కలిగించడమే కాకుండా ప్రమాదాలకు కూడా కారణభూతులవుతున్నారని ఇట్లాంటి వారిని గుర్తించడం జరుగుతుందని తదనంతరం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరు కూడా డ్రైవింగ్ లైసెన్స్ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ మరియు ఇన్సూరెన్స్ సంబంధించిన పేపర్లు ఎల్లప్పుడూ వాహనంలో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మొబైల్ డ్రైవింగ్ ఆపోజిట్ డ్రైవింగ్ డ్రంకన్ డ్రైవింగ్ రాష్ డ్రైవింగ్ లాంటి వ్యవహారాలను కఠినంగా శిక్షించడం జరుగుతుందిన్నారు.
ఈ కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలున్నా మహిళలపై ఆగని హింస

- సత్వర న్యాయంతోనే బాధితులకు ఊరట : ఐద్వా

**కారేపల్లి, నవంబర్26 (నినాదం న్యూస్):** దేశంలో మహిళ రక్షణకు పాలకులు ఎన్ని చట్టాలు చేస్తున్న వాటి అమలులో లోపాలతో హింస ఆగటం లేదని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ అన్నారు. మంగళవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సదస్సును ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో మెరుగు రమణ మాట్లాడుతూ మహిళలపై లైంగిక దాడులు, హత్యలు జరిగినప్పుడు మాత్రమే ప్రభుత్వాలు హడావిడి చేస్తున్నాయని తర్వాత మహిళ రక్షణ గాలికి వదిలేస్తున్నాయన్నారు. మహిళలకు రక్షణగా చట్టాలున్నా వాటి అమలులో జాప్యంతో హింస పెరగటానికి కారణమవుతుందన్నారు. సత్వర న్యాయంతో మానవ మృగాలలో భయం తో పాటు, బాధితులకు ఊరట కల్గుతుందన్నారు. మహిళలు ఇంకా రెండో తరగతి పౌరులుగానే పరిగణించబడుతున్నారని దీనికి మహిళలో ఐక్యత లోపమే కారణమన్నారు. జనాభాలో సగం భాగం మహిళలు ఉన్నా చట్టసభలలో సమ ప్రాధాన్యత లభించటం లేదన్నారు. మహిళ చైతన్యంతోనే సమాజంలో మార్పుకు నాంది పలుకుతుందని, ఆదిశగా విద్యావంతులైన మహిళలు, యువతులు ఆలోచించాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, అధ్యాపకులు రాజ్యలక్ష్మి, కవిత, ఐద్వా నాయకురాళ్లు స్వరూప, జ్యోతి పాల్గొన్నారు.



# గజ.. గజ.. భారీగా పెరిగిన చలి తీవ్రత



**వెల్గటూర్, నవంబర్26(నినాదం న్యూస్):** గత కొన్ని రోజులుగా ఉమ్మడి మండలంలో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. చలి తీవ్రతకు ప్రజలు గజ గజ వణుకుతున్నారు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని, చలి తీవ్రత విపరీతంగా పెరిగిపోయింది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయని వాతావరణ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు. చలి తీవ్రతతో చిన్నారులు, వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. శరీరానికి వెచ్చగా ఉండే స్వెట్టర్లు ధరించాలని చెబుతున్నారు. వాతావరణంలో చోటు చేసుకుంటున్న అనూహ్య మార్పులతో పగటి వేళ, రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు భారీ స్థాయిలో పడిపోవడంతో చలితో జనం గజ గజ వణికి పోతున్నారు. శీతాకాలం ప్రారంభం లోనే చలి తీవ్రత ఇలా ఉంటే రాబోయే రోజుల్లో ఎలా ఉంటుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉందని వైద్యులు పేర్కొంటున్నారు. అలాగే చర్మ సంబంధిత వ్యాధులతో పాటు.. దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దాదాపుగా నైరుతి రుతుపవనాలు తిరోగమనంతో మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు పెరగడం వల్లే రాత్రి వేళల్లో చలి తీవ్రత అధికంగా ఉంటుంది.

**పంటలపై ప్రభావం..**

చలి తీవ్రత తో పాటు మంచు కూడా అదే స్థాయిలో కురవడం వల్ల పంటల సాగుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. చలి తీవ్రతతో నేల లోని సూక్ష్మ పోషకాలు సరైన మోతాదులో పంటలకు అందక పంటలు ఎరుపు వర్ణంలోకి మారే అవకాశం ఉంది. ఈ రకమైన తెగుళ్ళు పత్తి పంటల పై అధికంగా ప్రభావం చూపే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అలాగే మిరప పంటలలో పూత, కాత రాలడం లాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయి. వాతావరణ మార్పుల వల్ల పలు సమస్యలకు దారి తీస్తోందని, రైతులు జాగ్రత్తలు తీసుకుంటే అధిక దిగుబడులను సాధించ వచ్చంటున్నారు. అనూహ్యంగా పెరిగిన చలి తీవ్రత తో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

## మాజీ ఎంపీ గొట్టె భూపతిని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**కరీంనగర్, నవంబర్ 26(నినాదం న్యూస్) :** పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టె భూపతి సతీమణి, రాచకొండ పోలీస్ కమిషనర్ గొట్టె సుధీర్ బాబు తల్లి అయిన దివంగత గొట్టె శాంత ఇటీవలే మరణించి నందున మంకమ్మతోటలోని గొట్టె భూపతి నివాసంలో గొట్టె భూపతిని, గొట్టె సుధీర్ బాబుని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. గొట్టె శాంత మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తన రాజకీయ జీవితంలో మాజీ అసెంబ్లీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావుతో ఉన్నటువంటి అనుబంధాన్ని మాజీ ఎంపీ గొట్టె భూపతి మంత్రి శ్రీధర్ బాబుతో గుర్తు చేసుకొని మాట్లాడారు. మంత్రి తో పాటు పరామర్శించిన వారిలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్, ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ నాయక్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా ప్రారంభమైన క్రిస్మస్ వేడుకలు

**8 ఇంక్లైన్, నవంబర్26 (నినాదం న్యూస్):** ప్రతి ఏడాది నవంబర్ 25న ప్రారంభమయ్యే క్రిస్మస్ పర్వదినముల సందర్భంగా 8 ఇంక్లైన్ కాలనీలోని సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చ్ ఆవరణములో ఫాస్టేట్ సెక్రటరీ పూర్ణాకర్ రెవరెండ్ బ్యులా వాట్సన్ అధ్యక్షతన క్రిస్మస్ వేడుకలను ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా– రెవరెండ్ బ్యూలా వాట్సన్– క్రీస్తు జననం విశిష్టతను గూర్చి వివరించారు అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సండే స్కూల్ చిన్నారులు, యూత్ సభ్యులు, స్త్రీల మైత్రి వారు మరియు మెన్స్ వారిచే నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్యాంప్ ఫైర్, ప్రత్యేక కీర్తనలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రూప్ చైర్మన్ వాట్సన్, అబ్రహం, జి దేవ సహాయం, బి జ్యోతి, సిహెచ్ దయాకర్, కె సుహాసిని, బి. సామ్యూల్ రాజ్, కాలనీ క్రైస్తవ మహిళలు పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# కారేపల్లిలో విద్యార్థుల ర్యాలీ



**కారేపల్లి, నవంబర్26 నినాదం న్యూస్:** భారత రాజ్యాంగంను ఆమోదించి 75 ఏండ్లు అయిన సందర్భంగా కారేపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ ఎస్ విజయకుమారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుండి బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగ ఔనత్యాన్ని ప్రిన్సిపాల్ విజయకుమారి వివరించారు. ఈకార్యక్రమంలో అధికారులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## 13 మందికి రూ.14,500 జరిమానా

**పెద్దపల్లి, నవంబర్ 26(నినాదం) :** మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు పెద్దపల్లి న్యాయమూర్తి ఎన్.మంజుల తీర్పు నిచ్చారు. శుక్రవారం వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ 13 మందికి పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచారు. వారిని విచారించిన న్యాయమూర్తి మంజుల 13 మందికి రూ.14,500 జరిమానా విధించారు. అయితే అత్యధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన మామిడి రమేష్ కు మరియు పెద్దపల్లి కి చెందిన పంకజ్ అను వ్యక్తులకు రూ.500 జరిమానా తో పాటు సామాజిక సేవలో భాగంగా మూడు రోజులపాటు జిల్లా కోర్ట్ పెద్దపల్లి లో క్లీనింగ్ పనులు చేయాలని తీర్పునిచ్చారు. బుధ, గురు మరియు శుక్ర వారాల్లో క్లీనింగ్ పనుల్లో ఉపయోగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

### ఘనంగా రాజ్యాంగ

# దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి, నవంబర్ 26(నినాదం) :** మహాకవి పోతన కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవం వేడుకగా నిర్వహించారు, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అడకపురం చంద్రమౌళి సభాధ్యక్షులుగా ముఖ్య అతిథులుగా చొప్పదండి దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా ప్రధానం కార్యదర్శి మరియు బొచ్చ శంకర్ గద్దం శంకర్ సభలో మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని రాయడంలో తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా 35 నెలల 18 రోజులు కష్టపడి భారత రాజ్యాంగాన్ని రాసి భారతదేశ మొట్టమొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ గారి నేతృత్వంలో 300 మంది సభ్యుల మధ్య భారత రాజ్యాంగాన్ని ఆమోదించబడిన రోజు నుండి నేటికీ 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగంలో 395 ఆర్టికల్స్ 26 భాగాలుగా 12 షెడ్యూలతో కూడిన భారత రాజ్యాంగంలో ప్రజలందరూ స్వేచ్ఛ స్వతంత్రాలతో సమానంగా జీవించే హక్కు, ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించి ప్రపంచ దేశాలన్నీ కూడా భారత రాజ్యాంగాన్ని చూసి ఎంతో గర్వపడే విధంగా ప్రశంసలు కురిపించారు, అలాంటి రాజ్యాంగ దినోత్సవ మన పోతన కాలనీలో నిర్వహించుకోవడం పోతన కాలనీ ప్రజలందరూ సంతోషపడి రోజుగా భావించారు ఈ కార్యక్రమంలో పోతులూరి రాజయ్య లక్ష్మం నారాయణ శ్రీనివాస ప్రసాదు రాజయ్య బుచ్చయ్య రాయమల్లు మరియు మహిళ కాంట్రాక్ట్ కార్మికులతో సభ నిర్వహించడం జరిగింది సభ వందన సమర్పణ బొత్స శంకర్ నిర్వహించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట,నవంబర్ 26(నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో మంగళవారం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హుజురాబాద్ బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యాక్షులు ఎం.సదయ్య మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగాన్ని చదవాలని, రాజ్యంగాపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అతి పెద్ద లిఖిత రాజ్యాంగ మని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించాలనీ, దేశ గౌరవాన్ని పెంపొందించాలని సూచించారు.. రాజ్యాంగ ఏర్పాటుకు అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ ఎం మాధవి, డాక్టర్ కె.రాజేంద్రం, డాక్టర్ గణేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రవి, ఎల్.రవిందర్, పి.శ్రీనివాస్ రెడ్డి. ఉమాకిరాల్, కిరణ్ కుమార్, మమత, రమేష్,రవి ప్రకాశ్, సుష్మ, ప్రకాంత్,అరుణ్ విద్యార్థిని పాల్గొన్నారు..

## కామన్ పూర్‌లో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

- **కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పురుమల్ల శ్రీనివాస్**



**కరీంనగర్, నవంబర్ 26(నినాదం న్యూస్) :** మంగళవారం రోజున కొత్తపల్లి మండలంలోని కమన్ పూర్ గ్రామంలో ఎంజైరెగ్స్ నిధుల ద్వారా ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి .పురుమల్ల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు మడుపు మోహన్,మాజీ సర్పంచ్ బోనాల మురళి,గ్రామ శాఖ అధ్యక్షులు రుద్ర మనోహర్,పంజాల శ్రీనివాస్,బొమ్మ ఈశ్వర్,కోడూరు శ్రీనివాస్,గడ్డం శ్రీరాం,పంజాల కృప సాగర్,బూస సందీప్,బుస సంపత్,మేడి శ్రీనివాస్, యెనుమట్ల జగన్,నౌండ్ల వెంకటేష్ కిషన్,ఎన్ ప్రభాకర్,వివిధ గ్రామశాఖ అధ్యక్షులు ఆరె మల్లేశం,బత్తిని గణేష్,అవదగోని శ్రీనివాస్,ఓరుగంటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**జగిత్యాల, నవంబర్ 26 (నినాదం న్యూస్):** ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్పూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందించాలని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్పూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా



సిబ్బంది చే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు ఆర్ ఎస్ ఐ లు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి

- **పట్టభద్రుల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**

**కరీంనగర్, నవంబర్ 26(నినాదం న్యూస్) :** మార్నింగ్ వాకింగ్ లో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ఐటిఐ కాలేజీ మైదానంలో వాకింగ్ చేస్తూ, పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకున్న పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అనంతరం వివిధ గ్రామాల పర్యటించి అక్కడున్న పట్టభద్రులతో సమావేశమయ్యి ఓటు పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. పెద్దపెల్లి జిల్లా కేంద్రం ప్రకటించినప్పటి నుండి ఇప్పటివరకు ఎటువంటి డెవలప్మెంట్ అనేది లేదు అని పేర్కొన్నారు.పుడ పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటుచేసి పెద్దపల్లి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.మిషన్ భగీరథ పైప్ లైన్స్ సరిగ్గా లేక త్రాగునీరుకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని జిల్లా హెడ్ క్వార్టర్ అయినా చిల్డ్రన్స్ పార్క్ లేదని సరియైన డ్రైనేజ్ సిస్టమ్స్ లేక నీరు నిలిచి చాలాదుర్గంధం వాసన వస్తుందని దాని ద్వారా దోమలు ఎక్కువై అనారోగ్యానికి గురవుతున్నామని చెప్పుకొచ్చారు.పెద్దపెల్లి జిల్లా కేంద్రమైనను ఇక్కడ మహిళలకు ప్రత్యేక మహిళ డిగ్రీ కళాశాల లేదు అని మహిళ కళాశాల కొరకు కృషి చేయలని కోరను. సింగరేణి ప్రాతం కాబట్టి మైనింగ్ సంబంధించిన యూనివర్సిటీ కొరకు కృషి చేయలని కొరరు
జిల్లా కేంద్రమైన ను సరియైన కోచింగ్ సెంటర్లు లేక ఇక్కడున్న నిరుద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పోటీ పరీక్షలకు



ప్రిపేర్ అయ్యేవారికి ప్రత్యేకమైన ఒక యాప్ ను ఈ యాప్ లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి అన్ని రకాల మెటీరియల్ పొందుపరుస్తామని తెలిపారు.ఇది పూర్తిగా ఉచితంగా అందిస్తామని,పట్టబద్రుల కోసం ప్రత్యేకమైన స్టడీ హాల్స్ ను ఏర్పాటుచేసి మెటీరియల్ కూడా అందిస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో పెద్దపెల్లి ట్రస్మా ప్రెసిడెంట్ శ్రీధర్, ట్రస్మా డిస్ట్రిక్ ప్రెసిడెంట్ ఏ.కేశవరెడ్డి,ట్రస్మా స్టేట్ అడ్వైసర్ ఆర్ వి రమణారావు, ట్రస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఏ. శ్రీనివాస్,ఆనంతుల శ్రీనివాస్ జాజిరెడ్డి, ఆయస్, హామీనొద్దీన్, శోభరాణి, ఫజల్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సపోస్ క్రిస్మస్ సంబురాలు

**జగిత్యాల, నవంబర్ 26(నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్ సిఎస్ఐ వెస్లీ చర్చిలో రాత్రి సపోజ్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫాస్ట్రేట్ చైర్మన్, ఆలయ గురువు రైట్ రెవ జీవరత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల సందర్భంగా ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతంకు సంబంధించిన ప్రత్యేక నాటికను ప్రదర్శించారు. సండే స్కూల్ పిల్లలు, కమిటీ సభ్యులు పరిశుద్ధ బైబిల్ గ్రంథంలోని పాత్రలకు సంబంధించి ధరించిన వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. క్వాయర్స్, సంగీత వాయిద్యాలతో పాడిన భక్తి గీతాలతో క్రైస్తవులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. అనంతరం జరిగిన ఆరాధనలో ఆలయ గురువు రైట్ రెవ జీవరత్నం మాట్లాడుతూ క్రైస్తవులు క్రిస్మస్ ని ఏ విధంగా చూడాలి, క్రిస్మస్ ద్వారా దేవుడు మానవాళికి పంపిన సందేశం ఏమిటి అనే అంశంపై



వర్తమానాన్ని అందించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగా కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాగా జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలో క్రిస్మస్ సంబరాలు సమీపిస్తున్న క్రమంలో క్రైస్తవ కుటుంబాల్లో అప్పుడే దుస్తుల కొనుగోలుకు సిద్ధమవుతున్నారు.

## రాజ్యాంగం ద్వారానే దేశ పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం

**- సుడా చైర్మన్**
**కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్, నవంబర్ 26(నినాదం న్యూస్)** : రాజ్యాంగం ద్వారానే దేశ పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం లభించిందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి




పూల వేసి మాట్లాడారు.రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా..జిల్లావాసులకు భారత రాజ్యాంగ దినోత్సవ" శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గనిర్దేశనంలో అందించిన రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పమని అన్నారు. 1949 నవంబర్ 26 న రాజ్యాంగాన్ని ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయంతో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా పరిఢవిల్లుతోందని చెప్పారు. దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన రాజ్యాంగ నిర్మాతలను సంవిధాన్ దివస్ రోజున స్మరించుకోవడమే కాకుండా రాజ్యాంగ విలువలు కాపాడుతూ ఆ మహాశయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రతినిత్యం మన హక్కులు, బాధ్యతలను గుర్తుచేస్తూ, అందరికీ సమానావకాశాలతో ప్రగతిపథంలో బాటలు వేయడానికి నిత్యస్ఫూర్తిగా నిలిచే మూలస్తంభం మన రాజ్యాంగమని పేర్కొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- సైబర్ నేరాలపై విలాసాగర్ గ్రామస్తులకు అవగాహన**

**- చట్ట వ్యతిరేక పనులు చేస్తే సహించేది లేదు**

**- జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి**



**జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో గ్రామస్తులకు మాదకద్రవ్యాలు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ, ప్రజలు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా గంజాయి డ్రగ్స్ లాంటివి దురలవాట్లకు బానిసలు కాకూడదని ఆయన తెలిపారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు బాగా బాగా పెరిగిపోయాయని ప్రజలు ఏమాత్రం అప్రమత్తంగా ఉన్న భారీ మూల్యం చెల్లించక తప్పదని వారికి సూచించారు. ముఖ్యంగా గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్లు చేసి ఓటీపీలు చెప్పమంటే చెప్పకూడదని బ్యాంక్ డీటెయిల్స్ ఇవ్వకూడదని అలాగే అనవసరమైన లింకులను ఓపెన్ చేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలో చివరి గ్రామమైన విలాసాగర్ గ్రామంలోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అనవసరమైన విషయాలలో గొడవలు పడకూడదని అందరు కలిసిమెలిసి మీ గ్రామానికి మీ కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. విలాసాగర్ గ్రామం పై కరీంనగర్ సిపి ప్రత్యేక దృష్టి సారించారని కాబట్టి ఇక్కడి యువకులు ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో తమ జీవన విధానాన్ని కొనసాగించాలని మీకు ఏమైనా సమస్యలు ఉంటే మమ్మల్ని సంప్రదిస్తే వాటిని పరిష్కరిస్తామని సీఐ తెలిపారు. అనవసరమైన విషయాలలో ఆవేశాలకు పోయి గొడవలకు పాల్పడరాదని గ్రామస్తులకు హితవు పలికారు. ముఖ్యంగా మద్యం గంజాయి డ్రగ్స్ పేకాట లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనవసరమైన సమస్యలను సృష్టిస్తే చట్టపరంగా శిక్షించాల్సి వస్తుందని ఇకపై ఈ గ్రామం నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి మిగతా గ్రామాలకు ఆదర్శంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీసు అధికారి నెల్లి మోహన్ గ్రామ యువకులు పెద్దలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**- పాల్గొన్న పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా.వీ.నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, నవంబర్ 26(నినాదం న్యూస్) :** భారత రాజ్యాంగానికి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు ఉన్నదని ఇతర దేశాల రాజ్యాంగాలకు మన భారతదేశ రాజ్యాంగం ఆదర్శనీయమని కరీంనగర్ అదిలాబాద్ - నిజామాబాద్- మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని విషయాలు మన భారత దేశ అభివృద్ధికి ఎనలేని సహాయం చేస్తుందని అభివృద్ధికి మార్గాలు చూపెడుతున్నదని చెప్పారు. మన దేశంలోని పలు అంశాలు రాజ్యాంగ హితమైన వని అదే విధంగా ప్రభుత్వాలు సైతం రాజ్యాంగం లోని విషయాలు అనుసరిస్తూ వారి యొక్క పరిపాలన కొనసాగిస్తున్నారని దీని ద్వారా భారత రాజ్యాంగం యొక్క విశిష్టత తెలుస్తుందని చెప్పారు భారతదేశానికి రాజ్యాంగము ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చినందుకు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కి భారతదేశ ప్రజలు ఎంతగానో రుణపడి ఉండాలని గుర్తు చేశారు.వారు చేసిన కృషి కారణంగానే నేడు మన భారతదేశం అభివృద్ధి ఘనంగా సాధిస్తుందని చెప్పారు. ప్రభుత్వ ప్రతినిధులందరూ రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వర్తిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగిభారత రాజ్యాంగ నిర్మాత అయిన భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేసి ఆదర్శంగా నిలవాలని కోరారు

ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని వాటిలోని విషయాలను సమగ్రంగా విశ్లేషించి అభివృద్ధి వైపు అడుగులు వేయాలని సూచించారు.శాసనమండలి ఎన్నికలలో ప్రతి అర్హుడైన పట్టభద్రుడు రాజ్యాంగంలో నిర్దేశింపబడి నటువంటి ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని సమాజాభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. అదేవిధంగా మొదటి దశలో ఓటరుగా నమోదు చేసుకోనటువంటి పట్టభద్రులు రెండవ దశలో నమోదు చేసుకొని తనకు మద్దతు తెలిపాలని కోరారు.

వేడుకలలో భాగంగా పలువురు విద్యావేత్తలను ప్రతినిధులను ఘనంగా సన్మానించి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీపీఎం జిల్లా మూడవ మహాసభలను

# జయప్రదం చేయండి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ పిలుపు**




**చౌటుప్పల నవంబర్ 26(నినాదం న్యూస్ ) :** పట్టణంలో డిసెంబర్ 15, 16, 17 తేదీలలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు.మంగళవారం చౌటుప్పల్ పట్టణంలో కందాల రంగారెడ్డి భవనంలో సిపిఎం మండల, మున్సిపల్ పట్టణ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు బండారి నర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎండి. జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ప్రధానంగా చౌటుప్పల పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా మహాసభలలో గత మూడు సంవత్సరాల నుండి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన

అనేక ప్రజా పోరాటాల గురించి చర్చించుకొని రాబోవు కాలంలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం, చిన్న నీటి వనరులకు కీలకమైన కాలువల పూర్తి కోసం, బస్వాపురం ప్రాజెక్టు, శివన్న గూడెం, గన్నమల్ల రిజర్వాయర్ల పూర్తి కోసం ఉద్యమాలు రూపొందించబోతున్నామని తెలియజేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య పరంగా ఎదుర్కొంటున్న అత్యంత కీలకమైన ఎయిమ్స్ పూర్తిచేసి అన్ని రకాల వైద్యం అందించడంతోపాటు జిల్లా కేంద్ర హాస్పిటల్,ఏరియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్ని రకాల వసతులను

డాక్టర్లను నియమించు వైద్యం అందించాలని, విద్య పరంగా భువనగిరి చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో జిల్లా కేంద్రంలో ఇంజనీరు,పీజీ కాలేజీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, మతోన్మాద భావజాలం పైన ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఈ మహాసభలలో చర్చించబోతున్నామని ఈ మహాసభల జయప్రదం కోసం ఈ ప్రాంత ప్రజలంతా అన్ని రకాలుగా సహకరించి ఆతిథ్యమిచ్చి మహాసభలను జయప్రదం చేయాలని జహంగీర్ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. పాషా, బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ నాయకులు చీర్క సంజీవరెడ్డి తడక మోహన్ రాయగిరి కృష్ణయ్య గోపగోని లక్ష్మణ్ దండా అరుణ్ కుమార్ శ్రీను ఉష్కాగుల రమేష్ పల్లె మధు కృష్ణ ఎండి ఖయ్యూం ఎండి రేష్మ రోడ్డసోని బత్తుల దాసు పల్లె శివ బోదాసు వెంకటేష్ ఆనగంటి రాజు బొడ్డు రాజు బత్తుల లక్ష్మయ్య తిగుళ్ల శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.

# మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**- రాజ్యాంగం మౌలిక స్వరూపం పై విద్యార్థులకు అవగాహన**



**జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్) :** 75 వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాలలో మానవ హక్కుల వేదిక రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం జరిపారు. విద్యార్థుల మధ్య జరిగిన సదస్సులో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్. తిరుపతయ్య మాట్లాడుతూ,రాజ్యాంగం మౌలిక స్వరూపం, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలను విద్యార్థులకు వివరించారు. భారత రాజ్యాంగం కలలుగన్న భారతదేశంలో పౌరులందరికీ హోదాలోనూ, అవకాశాల్లోనూ సమానత్వాన్ని సాధించటం పౌరులందరికీ రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయాన్ని సమాన ప్రాతిపదికగా అందించడం పాలకుల కర్తవ్యంగా ఉండాలన్నారు. భారత సుప్రీంకోర్టు నిన్న భారత రాజ్యాంగంలోని ప్రవేశికలో 1976 లో 46 రాజ్యాంగ సవరణ ద్వారా సామ్యవాదం, లౌకికవాదం అనే పదాలను ప్రవేశపెట్టడం సరైనదే అని తీర్పు ఇవ్వటాన్ని ఆహ్వానిస్తున్నాం అన్నారు. చివరగా ప్రశాంత్ విద్యార్థులతో రాజ్యాంగ ప్రవేశికను చదివి, సామూహికంగా ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త పుల్లూరి సంపత్ రావు మరో ముఖ్య వక్తగా పాల్గొన్నారు. స్రవంతి జూనియర్ కాలేజ్ యాజమాన్యం రెహమాన్, కొండ విజయ్ మానవ హక్కులు వేదికన్సభ్యులు అచ్యుత్, ప్రశాంత్, పవన్ లు పాల్గొన్నారు.

## జూనియర్స్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్లో కాటారం ట్రైబల్ హ్యాండ్ బాల్ అకాడమీ విన్నర్స్..



**కాటారం, నవంబర్ 26 నినాదం న్యూస్ :** ఆదివారం సిరిసిల్లలో జరిగిన జూనియర్స్ 19 ఇయర్స్ బాయ్స్ టోర్నమెంట్ లో 25 జట్లు పాల్గొనగా అందులో కాటారం ట్రైబల్ వెల్ఫేర్ అండ్ బాల్ అకాడమీ క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో విన్నర్స్ గా నిలిచినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ తెలిపారు. ఈ విజయం పట్ల కళశాల ప్రిన్సిపాల్ బి. లాలు, వైస్ ప్రిన్సిపాల్ హెచ్ . రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, పీడీ మహేందర్, పిఈటీ శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, ఉపాధ్యాయులు హార్షం వక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద యువకునికి సాయం అందించండి..

**- శంకరంపల్లి మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్**



**కాటారం, నవంబర్ 26 నినాదం న్యూస్ :** కాటారం మండలంలోని శంకరం పల్లి నాయకపు వాడకు చెందిన బీస్కుల రమేష్(చంటి) తీవ్ర అనారోగ్య సమస్య తో చావుతో పోరాడుతూ బాధపడుతున్నాడని శంకరంపల్లి మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, గ్రామస్తులు మంగళవారం తెలిపారు. ఇతను100 పడకల హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం జైన్ అయినట్లు తెలిపారు. అక్కడ నుండి పెద్ద హాస్పిటల్ కి వెళ్ళాలి అంటున్నారని, నిరుపేద కుటుంబంలో భీష్కుల రమేష్ తల్లీ దాతల సహాయం కోరుతుందని తెలిపారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహకరించగలరని కోరారు. పూర్తి వివరాలకు అశోక్ కుమార్ అంగజాల, మాజీ సర్పంచ్ శంకరంపల్లి, ఫోన్ పే : అంగజాల ఓదెలు పిసి 9502592868,ఫోన్ పే : అంగజాల అశోక్ కుమార్ 9866176294 ద్వారా కానీ లేక నేరుగా కానీ సహకరించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదాల భద్రత సమావేశం..



**కాటారం, నవంబర్ 26 నినాదం న్యూస్ :** జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత సమావేశాన్ని కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు కాటారం పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కాటారం సిఐ ఈ. నాగార్జున రావు, మహాదేవపూర్ సిఐ రామచంద్ర రావు, ఆర్ అండ్ బి, పిఆర్, ఎంపీఓ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, టీజీఎండిసి అధికారులతో రోడ్డు భద్రత విషయంలో సంయుక్తంగా విచారణ చేసి ప్రమాదాల నివారణకు గల చర్యల కోసం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లపై లారీల పార్కింగ్ మూలంగా అనేక ప్రమాదాలు తదితర అంశాలపై నెలకొన్నట్లు వారు గుర్తించినట్లు తెలిపారు. వారి వెంట ఎస్సై మ్యాక అభినవ్ పాల్గొన్నారు.

# రాజ్యాంగం నిర్దేశించే హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలి

**- అదనపు పాలనాధికారి గౌతమ్ రెడ్డి**

**జగిత్యాల, నవంబర్ 26(నినాదం న్యూస్):** రాజ్యాంగం నిర్దేశించే హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని అదనపు పాలనాధికారి గౌతమ్ రెడ్డి అన్నారు.జగిత్యాల పట్టణ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నేడు నవంబర్ 26 తేదీని పురస్కరించుకొని భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంను నిర్వహించారు. రాజనీతి శాస్త్రం విభాగం, జాతీయ సేవ పథకం పక్షాన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జగిత్యాల అదనపు పాలనాధికారి శ్రీ గౌతమ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులతో మాట్లాడారు. అంబేద్కర్, బాబు రాజేంద్రప్రసాద్ తదితర జాతీయ నాయకుల సుధీర్ఘ కృషి ఫలితంగా భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఏర్పడిందని, ఇది భారత ప్రజలందరికీ ఒక వరమని తెలిపారు. అందరూ రాజ్యాంగం కల్పించే హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని, అప్పుడే గుణాత్మకమైన సామూహిక సామాజిక జీవనం సాధ్యమవుతుందన్నారు. అనంతరం జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారులు యన్. సంగీత రాణి, జి. సుజాత, డా. శ్రీలత తదితరులు



విద్యార్థులతో రాజ్యాంగం పట్ల విధేయత కలిగి ఉండుటకు ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ఉప ప్రధానాచార్యులు శ్రీ జి. చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రమోద్ కుమార్, యం.ఎ. రహీమ్, యాస్మిన్, రక్షిత, వి. వరప్రసాద్, యస్. మల్లికార్జున్, జమున, రాంచంద్రం, సునీత, జ్యోత్స్న తదితర అధ్యాపక బృందం విద్యార్థినులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

**- విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామలలో విధిగా పర్యటించాలి**

**- నూతన సాంకేతిక వ్యవస్థ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి**



**జగిత్యాల, నవంబర్ 26(నినాదం న్యూస్):** వార్షిక తనిఖీ లో భాగంగా మంగళవారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, పెండింగ్ ఉన్న కేసులను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5 ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, సి.ఐ కృష్ణ రెడ్డి , ఎస్సైలు సుధాకర్ దత్తాత్రి ,కుమారస్వామి, సతీష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక భావన సమాజ హితాన్ని కోరుకుంటుంది

**- పీ. సుగుణాకర్ రావు, బీజేపీ సీనియర్ నాయకులు**

**కరీంనగర్, నవంబర్ 26(నినాదం న్యూస్) :** కార్తిక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో ఈరోజు కరీంనగర్ గాంధీ రోడ్ లోని టీటీడీ కళ్యాణమండపం ఆవరణలో బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ నిర్వహణలో కార్తీక దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోత్సవాలతో భక్తి పాటలతో టీటీడీ ప్రాంగణం మారు మ్రోగింది. వేలాది భక్తులు దైవస్మరణతో దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పి సుగుణాకర్ రావు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, భక్తి భావన, ఆధ్యాత్మికత మానవన్ని చక్కటి మార్గంలో నడిపిస్తుందని, దైవచింతనతో సమాజ హితం కొరకు పాటుపడతారని అలాంటి భక్తి భావనను పెంపొందించాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మన దేశంలో ప్రజాస్వామ్య విలువలు శాంతిభద్రతలు ఉండటానికి ప్రధాన కారణం మన సమాజంలో తరతరాల నుండి వస్తున్న ఆచారాలు సాంప్రదాయాలు దోహదం చేస్తున్నాయని అన్నారు. మనవులు తన కుటుంబంతో, సాటి వ్యక్తులతో, ప్రకృతిలో ఎలా జీవించాలనే అనేక విషయాలు మన పూర్వీకులు మనకు వారసత్వంగా తెలుపుతూ వస్తున్నారని అందుకే మన దేశం ప్రపంచ దేశాలకు ఆధ్యాత్మిక




కేంద్రంగా నిలిచిందని తెలిపారు. మన సమాజం దేశం సమైక్యంగా సంక్షేమ దిశలో పయనించుటకు మనలో ఉన్న ఆధ్యాత్మిక భావన కారణమని అలాగే మన పురాణాలు, శాస్త్రాలలో తెలిపిన విధంగా వ్యవహరించాలని తెలిపారు. శ్రీ మహేశ్వర శర్మ మాట్లాడుతూ,కార్తిక మాసం మనకు ఎంతో విశిష్టమైనదని శివకేశవులు ఇరువురిని ఈ మాసంలో పూజిస్తారని అలాగే దీపారాధన ఉద్దేశం కేవలం చీకటిని తొలగించుట మాత్రమే కాదని మనలోని, సమాజంలోని చెడును తొలగించి మంచిని పెంపొదించుటడమే లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, వేలాది భక్తులు మరియు గంప జగన్, హరికుమార్ గౌడ్, మహిపాల్, భాగ్య, శైలజ, విజయలక్ష్మి, దుర్గం మారుతి, తాడూరి బ్రహ్మం, నరహరి, పిట్ల స్వామి, రమేష్, జెడి భగవాన్, మిరియాల్కార్ ఆనంద్ మొలుగురి కిషోర్, సతీష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను సాధనకు కృషి చేయాలి

- తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువులో రాణించాను
- పది మందికి మంచి చేయాలనే నా భార్య స్ఫూర్తితో ఐఏఎస్ సాధించాను
- విద్యార్థినులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం, నవంబర్ 26(నినాదం న్యూస్ ):**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజ్మమిల్ ఖాన్ అన్నారు. మంగళవారం ఖమ్మం త్రీ టౌన్ గాంధీ చౌక్‌లోని ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజ్ నందు రోటరీక్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని విద్యార్థినులకు ఏక రూప దుస్తులను అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జీవితం చాలా చిన్నదని, సమయం త్వరగా గడిచిపోతుందని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సాకులు వెతకకుండా ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటే గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆస్కారం ఉంటుందని, దీనికి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం ఉదాహరణ అని అన్నారు. ఆలోచన చిన్నగా ఉంటే మనం ఇక్కడే నిలిచిపోతామని, పిల్లలు పెద్ద, పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ప్రతి రంగంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. మన లక్ష్య సాధనలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడితే విజయం వరిస్తుందని అన్నారు.

తన భార్య కేరళ రాష్ట్రంలో చిన్న ప్రాంతం నుంచి వచ్చి ముందు అధ్యాపకులుగా పని చేసి ప్రస్తుతం ఇండియన్ ఫారిన్ సర్వీస్ గా పని చేస్తున్నారని, పది మందికి మంచి చేయాలనే ఆలోచనకు తన భార్య నుంచి తనకు స్ఫూర్తి లభిస్తుందని అన్నారు. సులభమైన జీవితం ఎవరికి ఉండదని, తేలికగా లభిస్తే దాని విలువ మనకు తెలియదని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక స్ఫూర్తి నిర్దేశించుకోవాలని, సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తి ఇచ్చేవారు ఉన్నారని అన్నారు. తాను చదువు కోకపోయినా బిడ్డలు చదువుకోవాలని కష్టపడి చదువిస్తున్న తల్లి దండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని అన్నారు. చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, 10వ తరగతి నుంచి తండ్రి తీసుకున్న శ్రద్ధ కారణంగా బాగా చదివానని అన్నారు.

డిగ్రీ తర్వాత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని సివిల్స్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని అన్నారు.

విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత సమాజంలోని నలుగురిని ఆదుకొని వారు కూడా ఉన్నతస్థాయికి చేరుకునేలా కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మల్లాది వాసుదేవారావు, మేళ్లచెరువు వెంకటేశ్వర రావు, కె.పాపారావు, సాంబశివరావు, రవీంద్ర నాథ్, హరి శ్రీనివాస్, సుధాకర్ రావు, ఇంటర్మీడియేట్ జిల్లా విద్యాధికారి రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- నిరసన చేపట్టిన ఉద్యోగులు



**కారేపల్లి నవంబర్ 26 నినాదం న్యూస్:**
కస్తూర్భాగాంధీ విద్యాలయంలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కారేపల్లి కేజీబీవీలో ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించిన ఉద్యోగులు నినాదాలు చేశారు. ఈసందర్భంగా టీఎస్ఎస్‌యూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కస్తూర్భాలో పని చేస్తూ బాలిక విద్యకు కృషి చేస్తున్న తమ పట్ల ప్రభుత్వ వివక్ష తగదన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయ, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బీ.వసంత, ఎండీ.సమీనా కౌసర్, ఏ.శ్రీలత, జి.విజయ మమత, విజయలక్ష్మి, కోటమ్మ, మరియమ్మ, పార్వతి, విజయ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణం



**అల్వాల్, నవంబర్ 26 (నినాదం న్యూస్)**
దక్షిణ కాశీగా ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం వేములవాడ రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలును ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి సోమవారం సాయంత్రం జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ మేరకు ఈఓ వినోద్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఈనెల 02 శనివారం నుండి డిసెంబర్ 01 ఆదివారం వరకు సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా ప్రతిరోజు రాజన్న ఆలయ కళావేదిక ప్రాంగణంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వాస్తవ్యులు వై.విజయవల్లిచే కూచిపూడి నృత్యసాంస్కృతిక కార్యక్రమాలును నిర్వహించాము. శివపార్వతుల కళ్యాణ ఘట్టమును చిన్నారులు అద్భుత నృత్యలకు శివపార్వతులే కైలాసం నుండి వేములవాడకు వచ్చి కళ్యాణం చేసుకు న్నారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఏకాగ్రతతో వీక్షించారని అన్నారు. నృత్యం చేసిన చిన్నారులను అభినందించి రాజన్న ప్రసాదం అందజేసిన ఆలయ ఈఓ. భక్తులు చిన్నారులతో ఫోటోలు దిగడానికి ఆత్రుత చూపించారు. లిసామూహిక కార్తీక దీపోత్సవంలి రాజన్న ఆలయంలోసామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంనుసుహాసినీలచే సా 6:00 గం.ల నుండి రాత్రి 8:00 గం.ల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చక చంద్రగిరి శరత్, రామయ్యాశర్మ దుమాల నాగరాజు శర్మ, కట్కూరి వెంకటయ్య, ఇతర ఉద్యోగులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే రాందాస్‌నాయక్
- విశ్వనాధపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కారేపల్లి నవంబర్ 26 నినాదం న్యూస్:**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతు శ్రేయస్సే లక్ష్యంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజపాలన ఏమిటో చూపిస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, డీసీసీ అధ్యక్షులు పువ్వాడ దుర్గా ప్రసాద్‌లు అన్నారు. ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా మంగళవారం కారేపల్లి మండలం విశ్వనాథపల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 14 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు, రూ.12 లక్షలతో చేపట్టిన అంగన్వాడి భవన నిర్మాణానికి డీసీసీ అధ్యక్షులుతో కలిసి వైరా ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు రైతును దివాళా తీయించారని విమర్శించారు. కేసీఆర్ రైతు రుణమాఫీ చేయక పోగా బ్యాంకు నుండి తాఖీదులు ఇచ్చే విధంగా చేసి రైతును మొండి బకాయిదారిగా మార్చారని ఆరోపించారు. రైతు పండిరచిన ధాన్యంకు మద్దతు ధర రూ.2330తో పాటు బోనస్ రూ.500 ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమన్నారు. ఇప్పటికే రుణమాఫీ 70 శాతం పూర్తి అయిందని మిగతా త్వరలో చేయబోతున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్, పేదలకు ఉచిత కరెంట్, యువతకు ఉద్యోగాలు, పోడు పట్టాలు ఇస్తూ ప్రజా మన్నలను కాంగ్రెస్ ప్రభుత్వం పొందుతుందన్నారు. అధికారం లేకుండా కేటీఆర్ ఉండలేకుండాఉన్నారని దీంతో లేని పోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. అనంతరం వాణిజ్యా విభాగం జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ గంగాదర్, ఎంపీడీవో సురేందర్,ఎంపీఓ రవీంద్రప్రసాద్, ఎంఈఓ జయరాజు, డిఈ కరుణాకర్ రెడ్డి, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, వాణిజ్యా విభాగం జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్‌మనియార్, నాయకులు రామ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి టోనీ, మల్లెల నాగేశ్వరరావు, దారావత్ వినోద్, బానోతు దేవ్లా నాయక్, గుగులోత్ శ్రీను, బానోత్ హిరాలాల్, దారావత్ భద్రునాయక్, గుగులోత్ భీముడు, కడియాల సుధాకర్, తోటకూరి రాంబాబు, విష్ణువర్ధన్ రెడ్డి, ఇందిరాజ్యోతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా అయ్యప్ప పడిపూజ







**- అయ్యప్ప శరణు ఘోషతో.. మారు మ్రోగిన ప్రాంతం**

**- తరలివచ్చిన అయ్యప్ప భక్తులు**

**ఆళ్లపల్లి నవంబర్ 26 నినాదం న్యూస్**

కార్తీక మాసం ఆరంభంతోనే.. శరణం శరణం అయ్యప్ప అంటూ... కుల ..మత.. పట్టణ పల్లె భేద ధనిక భేదం లేకుండా అందరి నోటు మారుమ్రోగే పేరు.. శరణం ..శరణం అయ్యప్ప అంటూ అత్యంత నియమా నిష్ఠలతో 41 రోజులపాటు మండల దీక్షలు చేయడం బ్రహ్మ ముహూర్తము సమయములో చన్నీటి స్నానం ఆచరించడం.. కటిక నేలపై శయనం.. నల్లని దుస్తులు.. పాదరక్షలు లేకుండా కాలినడకన.. ఇలా అనేక కఠిన నియమాలు పాటిస్తూ అయ్యప్ప స్వాములు.. శ్రీ శోభ కృతు నామ సంవత్సర కార్తీక మాసం పంచమి సోమవారం రాత్రి మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త బూర్ణ రాంబాబు, విజయ దంపతుల కుమారుడు వినయ్ మణికంఠ స్వామి ఇంటి వద్ద స్వామి అనుగోజు నటరాజు, మల్లికార్జున్ గురుస్వామి, ఆధ్వర్యంలో హరి హరసుతుడైన అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవోపేతంగా అయ్యప్ప స్వామి నిర్వహించారు. అయ్యప్ప దైవాభిషేక సన్నిధిలో భక్తులతో పులకరించిపోయింది. స్వామియే శరణమయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప స్వామి.. అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో భక్తుల గానామృతంతో భక్తి తన్మయత్వం వెల్లి విరిసింది గురు స్వాముల పాటల బృందం ఆధ్వర్యంలో అయ్యప్పల పాటలు ఏరువాకతో మర్కోడు ప్రాంతమంతా పులకరించిపోయింది. డప్పు దరువులతో, కంజార వాయిద్యాలు, తాళ్ల భజనలతో ఆ ప్రాంతమంతా దేవా దేవుడు అయ్యప్ప స్వామి నామస్మరణతో తన్మయం చెందింది. అయ్యప్ప నామస్మరణతో పాటు గణనాథుడు సాయిబాబా, నాగరాజు, శ్రీకృష్ణుడు, విష్ణుమూర్తి, అమ్మవారు, శ్రీ వెంకటేశ్వర స్వామి కుమారస్వామి తదితర ముక్కోటి దేవతల పాటలన్నీ వినులు విందు చేసి అందరిని భక్తి సాగరంలో పాటల బృందం ఆధ్వర్యంలో ముంచేత్తాయి. అయ్యప్ప స్వామి పడిపూజ భక్తులను ఆధ్యాత్మిక ఆనంద డోలికల్లో ముంచెత్తింది... అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని గురు స్వామి అయ్యప్పల ఆధ్వర్యంలో శాస్త్రత్తముగా నిర్వహించారు ఈ పడిపూజ కార్యక్రమాన్ని తిలకించేందుకు కాచనపల్లి, గుండాల, మండలంలోని అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున తరలివచ్చారు అయ్యప్ప భజన మండలి అయ్యప్ప స్వాములతో దాదాపు గంటలపాటు నిర్వహించిన గానామృతం అందరి మదిలో ఆధ్యాత్మ శక్తిని పెంపొందించాయి అంబరావే.. దుర్గంబరావే..శివతాండవం.. గరల కంట ..గౌరీ వెంట.. గోపాలకృష్ణరా.. ఓం శ్రీ సాయి శ్రీ సాయి.. గణపతి సోదరా.. తీగ నాగన్న ఉయ్యాలో అంటూ.. తదితరు ఎన్నో పాటలతో భక్తులు తన్మయత్వం చెందారు. అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పాలాభిషేకం గంగాభిషేకం పన్నీరు అభిషేకం కనకా అభిషేకంతో పాటు నవరసాలతో కూడిన వివిధ రకాలతో ప్రత్యేక అభిషేకాలు పాలాభిషేకం అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు దైవానికి సమస్త అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ అయ్యప్ప పడిపూజ కార్యక్రమం సందర్భంగా.. వివిధ గ్రామాల నుంచి వచ్చిన అయ్యప్ప స్వాములు ప్రత్యేక భక్తి పాటలతో పడి పూజకు వచ్చిన భక్తులను అలరింప చేశారు. అనంతరం పడిపూజ కార్యక్రమంలో భాగంగా.. ముఖ్య ఘటమైన అయ్యప్పస్వామి 18 మెట్లను పూలమాలలతో అలంకరించి అయ్యప్ప గణపతి కుమారస్వామి పటాలను పెట్టి స్వామివార్లకు పూజలు నిర్వహించి గురు స్వామి అయ్యప్ప స్వాములు అంతా..18. మెట్లపై కర్పూర హారతి బిల్లలను వెలిగించడంతో స్వాములు భక్తులు నుండి ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అంటూ నామస్మరణలతో ఆ ప్రాంతం అంతా మారుమ్రోగింది అయ్యప్ప స్వాములు శరణ ఘోషల మధ్య భజనలు కీర్తనలు పాటలు పాడారు ఈ పడిపూజ అనంతరం అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక ఉయ్యాలలో పవళింపు సేవతో భక్తి గీతాలపనతో ఈ కార్యక్రమం ముగిసింది. తరలివచ్చిన అయ్యప్ప స్వాములకు భక్తులకు అల్పాహార ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు యాసారపు శ్రీను, మన్యం సుబ్బారావు, తాళ్లపల్లి రమేష్, అయ్యప్ప స్వాములు భక్త మండలి స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

---

### ఎస్ఎస్‌వి ఫ్యాబ్రి ఇండస్ట్రీలో

# భారీ అగ్ని ప్రమాదం

**– ఫైర్ ఇంజన్లతో అదుపులోకి రాని మంటలు**

**- శ్రమిస్తున్న ఫైర్ సిబ్బంది**

**- ప్లాస్టిక్ సంచుల తయారీ ముడి సరుకు కావడంతో అంతకంతకూ పెరుగుతున్న మంటలు**

**- మొత్తం 3 అంతస్తుల భవనంపై 2అంతస్తులు ఇప్పటికే అగ్నికి ఆహుతి**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 26 (నినాదం న్యూస్)**

జీడిమెట్ల పారిశ్రామిక వాడ జూలపల్లి రోడ్‌లో ఉన్న ఎస్ ఎస్ వి ఫ్యాబరీ ప్లాస్టిక్ సంచుల తయారీ ఇండస్ట్రీస్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. అగ్ని ప్రమాదం వలన భారీ ఆస్తి నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అగ్ని ప్రమాదం సమయంలో కంపెనీలో ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారు, సురక్షితంగా ఎంతమంది బయటకు వెళ్లారు అనే వివరాలు తెలియాల్సి ఉన్నదంటున్నారు. కంపెనీ 4 అంతస్తులలో ప్లాస్టిక్ సంచుల తయారీ విభాగాలు ఉండడంతో ఎగిసి పెడుతున్న మంటలను అదుపు చేయడం అగ్నిమాపక సిబ్బందికి సాధ్యం కావడం లేదు. అయినా అగ్నిమాపక సిబ్బంది ఏ మాత్రం వెనుకంజ వేయకుండా మంటలను అదుపు చేయుటకు సర్వశక్తులు ఒడ్డుతున్నారని అధికారులు వాపోయారు. ఎస్ఎస్‌వి ప్లాస్టిక్ సంచుల తయారీ పరిశ్రమలో వ్యాపించిన మంటలను అదుపు చేయుటకు 7ఫైర్ ఇంజన్లు, 40 వాటర్ ట్యాంకర్లతో ఫైర్ ఇంజన్లకు కావలసిన నీటిని అందుబాటులో ఉంచారు. రాత్రి కావడంతో సహాయక చర్యలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. మంటలు అదుపు చేయుటలో పరిశ్రమల నిర్వాహక విభాగం అధికారులు, డిఆర్ఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది, అగ్నిమాపక అధికారులు సిబ్బంది స్థానిక నేతలు పాల్గొన్నారు.



---

# సర్వోన్నత శాసనం భారత రాజ్యాంగం

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, రాజ్యాంగ దినోత్సవం**



**చేవెళ్ల నవంబర్ 26 (నినాదం న్యూస్):**

భారతదేశానికి సర్వోన్నత శాసనం "భారత రాజ్యాంగం" అని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం, ఆలిండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విషయాల్లో సమానత్వం కల్పించిందని తెలిపారు. అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో గొప్పవాడని కొనియాడారు. భారతదేశంలో రాజ్యాంగం సర్వోన్నతమైనదని, దేశంలోని అన్ని వ్యవస్థలు, సంస్థలు భారత రాజ్యాంగ పరిధికి లోబడే పనిచేయాలన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించు కోవాల్సిన బాధ్యత భారతీయులందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్యాగరి రాములు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగర్ ప్రభాకర్, సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యాయులు ఏర్పుల మల్లేష్, రంగా రెడ్డి జిల్లా సమత సైనిక్ దళ్ అధ్యక్షులు మాచనపల్లి రామస్వామి, సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాచనపల్లి రాంచందర్,ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్, రాజేష్, నాయకులు జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, పామేన మాజీ ఉప సర్పంచ్ విజయ్, అంబేద్కర్ సంఘం నాయకులు మద్దెల జంగయ్య, రవీందర్, బ్యాగరి అజయ్, సురేష్, ప్రసాద్, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

# హక్కులపై పోరాటాలు మాని ప్రభుత్వాలకు భజనలు చేయాలా ?





**- పెట్టుబడిదారులు ప్రజలపై భారాల మోపుతున్నారు**

**- పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చి సామాన్యులపై భారాలు మోపుతున్నారు**

**- సిపిఎం పార్టీ భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలి**

**- ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలి**

**- పేదలకు ఎర్రజెండా ఎప్పుడు అండగా ఉంటుంది**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**

**పినపాక, నవంబర్ 26, నినాదం న్యూస్**

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పినపాక మండల మహాసభ ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్‌లో కామ్రేడ్ కుంజ కృష్ణకుమారి జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ముందుగా సిపిఎం పతకాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆవిష్కరించారు. అనంతరం కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత ఏడూళ్ళ బయ్యారం క్రాస్ నుంచి వీధుల్లో మహిళలు కోలాటాలతో, ఎర్ర జెండాలతో నాయకులకు ఘనస్వాగతం పలికారు. వందలాది మందితో సభా ప్రాంగణం వరకు ప్రదర్శన నిర్వహించారు. పినపాక మండలం ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. అనంతరం జరిగిన మహా సభ మడివి రమేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఉందని ఈ సంక్షోభం వలన విపరీతంగా ధరల పెరుగుతున్నాయన్నారు. యువతకు ఉద్యోగాలు రావడంలేదని మరోవైపు ఉన్న కంపెనీలు మూతపడుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడడానికి పెట్టుబడిదారులు ప్రజలపై భారాల మోపుతున్నారన్నారు.నేడు దేశంలో విపరీతంగా నిత్యవసర వస్తువులు ధరలు పెరిగాయని కేంద్ర బిజెపి ప్రభుత్వం సంపన్నుల మీద పన్నులు వేసి సామాన్యులకు రాయితీలు కల్పించాల్సింది పోయి పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తున్నారని, సామాన్యులపై భారాలు మోపుతున్నారని తీవ్రస్థాయిలో బిజెపి ప్రభుత్వం పై మండిపడ్డారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అమ్మడం చేస్తున్నారన్నారు.

ఈ ప్రాంతంలో రైతాంగం పరిశ్రమలు వస్తే ఉపాధి కలుగుతుందని భవిష్యత్తు బాగుంటుందని భూములను ప్రభుత్వానికి ఇచ్చారని దీంతో ప్రభుత్వం బీటీపీఎస్ ల వంటి పరిశ్రమలు నిర్మించిన, ఈ పరిశ్రమలు ప్రజలకు ఉపాధి కల్పించకపోగా వ్యాపారాలకు లాభాల పంటగా మారిందన్నారు. స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఎక్కడ అమలు కావడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళలపై విపరీతంగా దాడులు పెరిగాయన్నారు. కావున ప్రజా సమస్యలపై సిపిఎం భవిష్యత్తు పోరాటాలకు ఈ మహాసభ వేదికగా కావాలన్నారు .కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలన్నారు. రైతు భరోసా పథకం, రైతుబంధు, కౌలు రైతులకు ఆర్థిక సాయం ఎందుకివ్వలేదో చెప్పాలని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు విసిగివేసారిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే ఇది కూడా అదే బాటలో నడుస్తుందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం కాకముందే కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత మొదలైందని, ఇచ్చిన హామీలను ఎప్పుడూ అమలు చేస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. గతంలో అనేకసార్లు ఇండ్ల గుడిసెలు పీకేస్తున్న భయపడని జనం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత గుడిసెలు పీకితే భయపడతారని ఎలా అనుకున్నారని ప్రశ్నించారు. ఈ పాలకులు అరెస్టులు చేయడం, జైలుకు పంపించడం, స్వప్రయోజనాల కోసం కంపెనీల పేరుతో భూములు లాక్కొని పేదలపై దాడులు చేయడం జరుగుతుందన్నారు. ఫార్మాసిస్టు పరిశ్రమలకు భూములు ఇచ్చేది లేదని బాధితులు తిరగబడుతుంటే వాళ్లు రైతులే కాదని పాలకులు అనడం సిగ్గుచేటని మండిపడ్డారు.రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలనను ప్రజలు సహించరని ఎర్రజెండా అండతో ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు.బీజేపీ, కాంగ్రెస్ పాలకులకు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే వారికి ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా ఉండి నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలో ఉందని, భవిష్యత్తు ఎర్రజెండాదేనని అన్నారు.ే కంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతోందని, ప్రజలలో తిరుగుబాటు పెరుగుతోందన్నారు . ప్రపంచంలో అనేక దేశాలు కమ్యూనిస్టు దేశాలుగా మారుతున్నాయన్నారు. కేంద్రంలో బిజెపికి పూర్తిస్థాయిలో మెజార్టీ రాలేదని, 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పిన దానిని ప్రజలు తిరస్కరించారన్నారు. 303 సీట్లకు గానూ 250 సీట్లకి పరిమితం చేసి ఇతరుల మీద ఆధారపడి ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి వచ్చిందన్నారు.

లగుచర్లలో ఫార్మా సిటీ పేరుతో గిరిజనుల భూములు లాక్కోవడం అన్యాయమన్నారు. గతంలోనే ఫార్మా సిటీ కోసం 13 వేల ఎకరాలు సేకరించారు. దానిపై రేవంత్ రెడ్డి వైఖరేంటో చెప్పాలన్నారు. ఇప్పుడు మళ్లీ లగుచర్లలో 13 వందల ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి పాలన అప్రజాస్వామికంగా కొనసాగుతుందని విమర్శించారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటాలు నిర్వహించాలి**

**–జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెచ్చా వెంకటేశ్వర్లు**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటాలు నిర్వహించాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కారం దిశగా కార్యకర్తలు ముందుకెళ్లాలన్నారు. ప్రస్తుత సీజన్లో ధాన్యం కొనుగోళు సక్రమంగా జరగడం లేదని,కేవలం సన్నరకం ధాన్యానికి రూ.500 అదనపు బోనస్ చెల్లించి చేతులు దులుపుకోవడం సరైన పద్ధతి కాదని అన్ని రకాల ధాన్యం గింజలకు బోనస్ చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు.

# కార్మిక హక్కులను కాలరాసే బిఎంఎస్‌ను నమ్మొద్దు






**- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్**

**- హెచ్ఐఎంఎస్ డబ్ల్యూ, సిఐటియు జెండాను ఆవిష్కరించిన కీలు కాని లక్ష్మణ్**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 26 (నినాదం న్యూస్)**

హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కలెక్షన్ అండ్ ట్రాన్స్పోర్ట్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు( హెచ్ ఐ ఎం ఎస్ డబ్ల్యూ) జగద్గిరిగుట్ట సైట్ పైప్ లైన్ రోడ్డులో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల శాఖ కార్యదర్శి కీలు కాణి లక్ష్మణ్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ మాట్లాడుతూ యాజమాన్యం కార్మికులకు చట్ట ప్రకారం రావలసిన వేతనాలు అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని అన్నారు. అందుకోసం హైదరాబాదులో ఉన్న 42 సైట్లల్లో హెచ్ ఐ ఎం ఎస్ డబ్ల్యూ సిఐటియు జెండా ఎగరవేసే కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. యజమానులకు అనుకూలంగా తొత్తులుగా ఉండే బిఎంఎస్ యూనియన్ సూచించారు. కార్మికులకు అమలు కావలసిన అగ్రిమెంటును మధ్యలో ఆపివేసి యాజమాన్యం, బిఎం ఎస్ యూనియన్ రెండూ కలిపి కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులతో వెట్టిచాకిరి చేయించాలని కుట్ర పన్నుతున్నారని, యాజమాన్యం బిఎంఎస్ యూనియన్ ను పావు గా వాడుకుని కార్మికులకు తీవ్ర అన్యాయం చేయాలని చూస్తుందని ఈ కుట్రను కార్మికుల్లోకి తీసుకెళ్లి యాజమాన్యం బిఎంఎస్ మోసాలను బట్ట బయలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కార్మికులకు ఎక్కడ ఎప్పుడు అన్యాయం జరిగిన సిఐటియు ఎర్రజెండా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కారం చేసిందన్నారు. ఆటో, భవన నిర్మాణ సెంట్రింగ్, ఆశ, మధ్యాహ్న భోజన, జిహెచ్ఎంసి కార్మికులకు ఎర్రజెండా అండగా ఉండి ఎన్నో సమస్యలని పరిష్కారం చేసిందన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో మంచి వేతన ఒప్పందాలు చేసి యజమానులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన కార్మికుల పక్షాన నిలకడగా పోరాడి నిజాయితీగా ఉండి సమస్యలు పరిష్కారం చే య ు డ ం లో ముందుందని అన్నారు. ఒకపక్క కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను సమర్థిస్తూనే ఇంకోపక్క కార్మికులకు న్యాయం చేస్తామనడం బిఎం ఎస్ నాయకులు ఆలోచన చేయాలని సూచించారు. కార్మిక చట్టాలని మొత్తం సమూలంగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా యజమానులకు బానిసలుగా ఉండే కార్మిక చట్టాలను కేంద్రంలో ఉండే బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆవిష్కరించిందని పేర్కొన్నారు. ఆ విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు అలుపెరగని పోరాటం చేస్తుందని ఈ పోరాటానికి కార్మిక వర్గం మొత్తం అండగా ఉండాలన్నారు. దేశంలో కార్మిక వర్గం వీరోచితంగాపోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను కాలరాస్తామంటే ఊరుకునేది లేదని అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం కుత్బుల్లాపూర్ మండల పరిధిలో ఏ రంగానికి సంబంధించిన కార్మికులు ఆపదలో ఉన్న సిఐటియు నాయకత్వం అందుబాటులో ఉండి కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాడిన చరిత్ర సిఐటియు దేనని అన్నారు. హైదరాబాదులో ఉన్న మొత్తం వేలాది మంది కార్మికులను ఐక్యం చేసి హెచ్ఐఎంఎస్ డబ్ల్యూ లో యూనియన్ పెడితే అది సహించని కొద్దిమంది కార్మికులను మోసం చేసి బిఎంఎస్ పేరుతో కుట్రలు చేసి జీతాలు పెంచకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం వెంటనే దిగివచ్చి కార్మికుల అగ్రిమెంటును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పసుల అంజయ్య, శంకర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఐ రమేష్, వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి, వెంకటేష్, కాత రమేష్, సిరాజ్, సారయ్య, యాకన్న, ఆంజనేయులు, లలిత, అస్లాం, సల్మాన్త తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిఎంఎస్ యూనియన్ నుండి సిఐటియు సంఘంలో చేరిన 15 మంది కార్మికులకు సిఐటియు కండువా వేసి ఆహ్వానించారు.



# మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలుపోద్దు

- మా గ్రామం వ్యవసాయ ఆధారిత గ్రామం
- ఉపాధి హామీ పథకంపై కుటుంబాలు ఆధారపడి బతుకుతున్నారు
- మున్సిపాలిటీలో కలిపితే ఉపాధిని కోల్పోతాం
- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తున్న దేవుని ఎరవల్లి గ్రామస్తులు

**చేవెళ్ల నవంబర్ 26 (నినాదం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం, దేవుని ఎరవల్లి గ్రామ ప్రజలు చేవెళ్ల మున్సి పాలిటీలో తమ గ్రామాన్ని కలుపవద్దు అంటూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా దేవుని ఎర్రవల్లి గ్రామ ప్రజలు మాట్లాడుతూ.... అక్టోబర్ 2న గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి మున్సిపాలిటీలో తమ గ్రామాన్ని కలుపొద్దని గ్రామ ప్రజలందరూ ఏక గ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. నేటికీ తమ గ్రామం వ్యవసాయదారులతో వ్యవసాయ ఆధారిత గ్రామంగా ఎంతో బాగుందని, గ్రామాన్ని మున్సిపాలిటీలో చేర్చితే అధిక ట్యాక్స్ లు కట్టడం జరుగుతుందని, వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న గ్రామ ప్రజలు ఇబ్బంది పడవలసిన పరిస్థితి వస్తుందని, అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ పథకం మీద ఆధారపడి గ్రామంలో చాలా కుటుంబాలు ఉన్నాయని అన్నారు.

మున్సిపాలిటీగా ఏర్పడితే ఉపాధి హామీ పని ఉండదని,స్వయం పరిపాలనలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలను ఎటువంటి సమస్య ఉన్న స్వయంగా అడిగే హక్కు ఉంటుందని,మున్సిపాలిటీలో కలిపితే ప్రజలు ప్రశ్నించే హక్కు కోల్పోతారని, గ్రామం పేరే కనుమరుగయ్యే అవకాశం ఉందని తెలిపారు. తమ గ్రామాన్ని మున్సిపాలిటీలో కలుపాలని ఉన్న ప్రతిపాదికను గ్రామ ప్రజలు ఏకకంఠంతో వ్యతి రేకిస్తున్నారని, గ్రామపంచాయతీ గానే ఉంచాలని ప్రజలు కోరుకుంటున్నారని, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదిరె బక్కయ్య, అదిరే చంద్రయ్య, సామ రంగారెడ్డి, బేగరి అరుణ్ కుమార్,కరికె శ్రీనివాస్, సామ రాజి రెడ్డి, బి శ్రీనివాస్ గౌడ్, హెచ్ రామకృష్ణ, సి, రమేష్, సి శ్రీనివాస్, చింపుల మల్రెడ్డి, కరికె సత్యనారాయణ, పాటి రవీందర్ రెడ్డి, ఎర్రవల్లి రాంరెడ్డి, అదిరే మహిపాల్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట సమయంలో

# ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి



- సకాలంలో బియ్యం సరఫరా చేయని మిల్లర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి
- ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలో రైతులకు చెల్లింపులు
- జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం



**ఖమ్మం,నవంబర్ 26(నినాదం న్యూస్ ):**
ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి నిర్దిష్ట సమయంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కు సంబంధించి ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ (సీతక్క), తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, కోమటిరెడ్డి వెంకట రెడ్డి తదితరులు పాల్గొని సూచనలు చేశారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు సంబంధించిన అంశాలను వివరిస్తూ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ధాన్యం కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలు, సన్న రకం దాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ తదితర అంశాలను వివరించారు.


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు గతంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అకాల వర్షాలు కురిస్తే రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని, నిర్దిష్ట సమయంలో ధాన్యం సేకరణ పూర్తి కావాలని, సేకరించిన వాటికి చెల్లింపులు పూర్తి చేయాలని తెలిపారు. గతంలో లేని విధంగా విధంగా ఈసారి సన్నాలకు బోనస్ చెల్లిస్తున్నామని, దొడ్డు బియ్యం వచ్చి సన్నాలలో కలిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మిల్లులకు పంపే సమయంలో ఏ రకం బియ్యం పంపిస్తున్నమో క్లారిటీ ఉండాలని, జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా దృష్టి పెట్టీ అధికారులకు ఇన్చార్జి లుగా బాధ్యతలు అప్పగించి సజావుగా ధాన్యం కొనుగోలు జరపాలని సూచించారు.

ధాన్యం సరైన సమయంలో ఇవ్వని మిలర్ల పై అవసరమైతే సివిల్ సప్లై యాక్ట్, ఎసెన్షియల్ కమోడిటీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యంలో తాలు, తేమ పేరుతో కోత విధించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. దొడ్డు రకం బియ్యాన్ని సన్న రకంగా తారుమారు చేసే వారిపై, గతంలో తీసుకున్న ధాన్యం మిల్లింగ్ చేసి ఇవ్వకుండా, బ్యాంక్ గ్యారంటీ లు ఇవ్వని మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని, వారి పై స్పష్టత తో ముందుకెళ్లాలని కలెక్టర్ లకు సూచించారు.

నవంబర్ 30వ తారీఖున మహబూబ్ నగర్ జిల్లాలో రైతు పండుగ చేసుకుంటున్నామని, ఈలోగా గరిష్టంగా ధాన్యాన్ని సేకరించి, బోనస్, చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. గన్ని బ్యాగుల సమస్య రాకుండా జాగ్రత్త పడాలని, ఇంచార్జి జిల్లా మంత్రులు తమకు కేటాయించిన ఉమ్మడి జిల్లాలో ధాన్యం సేకరణలో వచ్చే సమస్యలను ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారులు, కలెక్టర్ లతో సమన్వయం చేసుకొని ప్రతిరోజూ ఎప్పటి కప్పుడు రిపోర్ట్ లు తెప్పించుకొని పరిష్కరించాలని సూచించారు.

సంక్షేమ హాస్టల్ లకు, రెసిడెన్షియల్ పాఠశాలలు, చౌక ధరల దుకాణాలకు సన్న రకం బియ్యం అందిస్తామని చెప్పడం జరిగిందని, అందుకు గాను 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం అవసరం ఉంటుందని, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లు, అధికారులతో మేయర్ సమీక్ష





**కుత్బుల్లాపూర్, నవంబర్ 26 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సాబేర్ అలి తో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆయా డివిజన్ల పరిధిలో పలు నిర్మాణ అభివృద్ధి పనులకు గానూ వారికి అందవలసిన బకాయిలు (పేమెంట్స్)కొరకు అధ్యక్షుడు హరినాథ్ ఆద్వర్యంలో మేయర్ ను ,కమీషనర్ ను కలిసి వివరించారు.అందుకు సానుకూలంగా స్పందించిన మేయర్, కమిషనర్, ఇతర అధికారులతో మాట్లాడి వారికి రావల్సిన బకాయిలు త్వరలోనే అందించే విధంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. పెండింగ్ దశలో ఉన్న పనులపై ఆరా తీసి పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ లక్ష్మీ కుమారి, ఎస్.ఈ సత్యనారాయణ,ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వైకుంఠధామములో మూలిక సదుపాయాలు కల్పిస్తాం**



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని, కమిషనర్ సాబేర్ అలి ని,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి లను ప్రగతి నగర్ ఆల్విన్ మాజీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఆల్విన్ ఎక్స్ ఎంప్లాయిస్ డెత్ రిలీఫ్ ఫండ్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రగతి నగర్ వైకుంఠ ధామం ఏర్పాటు,సంబంధిత సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనకై కృషి చేయగలరని కోరారు. అందుకు మేయర్,కమీషనర్ సానుకూలంగా స్పందిస్తూ మౌలిక వసతుల రూపకల్పనకు ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి,లక్ష్మీ కుమారి,ఎస్. ఈ సత్యనారాయణ,ఎసిపి జ్యోత్స్న, ఆయా విభాగాల అధికారులు,ఇతర ముఖ్యులు, పాల్గొన్నారు.

**పెండింగ్ అభివృద్ధి పనుల పై సమీక్షించిన మేయర్**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఆయా డివిజన్లలో పెండింగ్ దశలో ఉన్న అభివృద్ధి పనులపై మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ సాబేర్ అలి తో కలసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు,సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలో పలు నిర్మాణ అభివృద్ధి పనులు,పెండింగ్ దశలో ఉన్న పలు పనులు పూర్తి చేయడం, కౌన్సిల్ సమావేశం నిర్వహణ వంటి కీలక అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి,ఎస్. ఈ సత్యనారాయణ,మేనేజర్ పవన్ కుమార్,టిపీఓ జ్యోత్స్న,ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క



మంగపేట, నవంబర్ 26 ( నినాదం న్యూస్ ) : అంబేద్కర్ అందరివాడని, అంబేద్కర్ స్ఫూర్తితో అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో తెలంగాణా సెంటర్ లో అంబేద్కర్ యువజన సంఘం మంగపేట కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి సీతక్క మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలనే అణగారిన వర్గాలకు అన్ని హక్కులు లభించాయని అన్నారు . అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహానికి, ఆదివాసీ ఉద్యమకారుడు కొమురం భీమ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపన కార్యక్రమాలలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం, కాంగ్రెస్ పార్టీ, పలు దళిత సంఘాలకు చెందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకుల పాల్గొన్నారు.

# సహకార రంగంలో కేడిసిసి బ్యాంక్ కు దక్కిన అరుదైన గౌరవం

**-బ్యాంక్ పాలకవర్గాన్ని అభినందించిన కేంద్ర హోం శాఖ మంత్రి**



జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్): దేశవ్యాప్తంగా సహకార బ్యాంకులు కస్టమర్లకు అందించే సేవలను గుర్తించి గడిచిన 9 సంవత్సరాలలో 8సార్లు ఉత్తమ బ్యాంకుగా కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎంపిక కావడం పట్ల సహకార బ్యాంకు పాలకవర్గ సభ్యులను కేంద్ర జూనియర్ హోం శాఖ మంత్రి అమిత్ షా అభినందించారు.. ఈ సందర్భంగా ఢిల్లీలోని హోంమంత్రి కార్యాలయం లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకు సహకార పాలక మండలి సభ్యులను అభినందించారు. అనంతరం అమిత్ షా మాట్లాడుతూ సహకార రంగంలో మీరు చేస్తున్న సేవలు అద్భుతం అని భవిష్యత్తులో ఇదే తరహా లో పనిచేసే మంచి ఫలితాలను సాధించాలని కేడిసిసి బ్యాంక్ పాలకవర్గానికి అమిత్ షా సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, వైస్ చైర్మన్ పింగిలి రమేష్,సీఈఓ సత్యనారాయణరావు, పాలకవర్గ సభ్యులందరినీ అభినందించి, ప్రతి సభ్యుడిని వ్యక్తిగతంగా శాలువాతో సత్కరించి మెమెంటోలను అందించారు..ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మాజీ శాసన సభ్యులు ఉచ్చిడి మోహన్ రెడ్డి, ముప్పాల రాంచందర్ రావు, సింగిరెడ్డి స్వామి రెడ్డి, నరేష్ రెడ్డి, రవీందర్ గౌడ్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, రమేష్ రెడ్డి,కమలాకర్,తిరుపతి రెడ్డి, కోటి, సాగర్, గోపాలరావు, సీపీ రమేష్,ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ హనుమంతరావు పాల్గొన్నారు...

# కుల, మతాలకు అతీతమైనది రాజ్యాంగం



నూతనకల్ నవంబర్ 26(నినాదం న్యూస్): భారత రాజ్యాంగం భగవద్గీత లాంటిదని ప్రతి ఒక్కరు చదివి హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పేర్కొన్నారు. మంగళవారం నూతనకల్ మండల కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అధికారులతో భారత సంవిదాన ప్రతిజ్ఞ చేయించి మాట్లాడారు.. అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదు భారత దేశంలో ఎన్నో మతాలు,కులాలు,జాతులు కలిసి మనుగడ సాధిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే అని భారతదేశంలో ఎన్నో మతాలు కులాలు జాతులు కలిసి మనుగడ సాధిస్తున్నాయి అంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే. అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ మనకు ప్రాత స్మరణీయుడు అని కొనియాడారు. ఈ రాజ్యాంగం అందరికీ రక్షణ అనంతరం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఇందిరా మహిళ శక్తి ,ఉపాధి హామీ భరోసా లో అమలు చేసే కార్యక్రమాల గురించి వివరించిన అనంతరం పంచాయతీ వర్కర్లను సన్మానించారు.

## ఎన్ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షుడిని

# కలిసిన గుండేటి మహేష్



జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం న్యూస్) : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించు కొని సంవిధాన్ దివాస్ సభకు విచ్చేసిన జాతీయ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు అరుణ్ చౌదరిని హైదరాబాద్ ఎయిర్పోర్ట్‌లో మర్యాదఁపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడు తూ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించు కొని హైదరాబాద్ వచ్చిన జాతీయ అధ్యక్షుడిని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపామని అనంతరం ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో చేస్తున్న పలు కార్యక్రమాల గురించి జాతీయ అధ్యక్షుడితో చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు. వరుణ్ చౌదరి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలపై ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని వారికి తెలిపినట్లు మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## భారత రాజ్యాంగం

# మహోన్నతమైనది

కోదాడ, నవంబర్ 26(నినాదం న్యూస్): భారత రాజ్యాంగం మహోన్నతమైనదని కోదాడ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎన్. రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగం మహోన్నతమైనదని, పరిపాలనాపరమైన అంశాలే కాకుండా, స్వేచ్ఛ, సమానత్వం , ప్రాథమిక హక్కులు, సామాజిక, ఆర్థిక విభేదాలు, ప్రజలలో వివక్ష లేకుండా చూసేది భారత రాజ్యాంగం అని ఆయన అన్నారు. దేశంలోని ప్రతి పౌరునికి రాజ్యాంగపు విలువలు తెలియజేయడం ఈ ఉత్సవాల ప్రత్యేకత అని ఆయన అన్నారు. ఈ భారత రాజ్యాంగం సామాన్యులకు ఒక రక్షణ గోడ లాంటిదని, హక్కులు, స్వేచ్ఛ, జాతీయ సమైక్యతను అందరిలో పెంపొందించి వాటిని పొందడానికి రాజ్యాంగం అందరికీ అవకాశం కలగజేసిందన్నారు.

## బలమైన గ్రామాల

# నిర్మాణమే లక్ష్యం

- సమాజానికి స్వచ్ఛమైన గాలి నీరు ఆహారం అందిస్తాం
- రోగరహితమైన సమాజం వైపు అడుగులు
- శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతోనే ఉపాధి...
- ఆర్గానిక్ దిశగా రైతులు అడుగులు వేయాలి.
- నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలి..

-భారతీయం రామన్న



దోర్నకల్ /మరిపెడ నవంబర్ 26(నినాదం న్యూస్ ): భారతీయ పరంపర ప్రతిష్టాన్ ఫౌండేషన్ భారతీయం రామన్న 16 సంవత్సరాలుగా భూమి మొక్కలపై పరిశోధనలు చేసి రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ నాణ్యమైన దిగుబడులు సాధించుకోవడానికి ఆర్గానిక్ సాయిల్ కండిషనర్, ఆర్గానిక్ గ్రోత్ ప్రోమోటర్ ను భూమిలో సారాన్ని పెంచుకోవడానికి కనుగొన్నారు.కిసాన్ పరివార్ సేవా సంస్థతో కలిసి రైతులకు చేరవేయడంలో విజయవంతం దిశగా అడుగులు వేస్తున్నారు.గ్రామాలు వ్యవసాయంపై ఆధారపడి జీవనాన్ని సాగిస్తుంటాయి.వ్యవసాయం వ్యవస్థల సహాయంతో పనుల్లో పురోగతిని సాధిస్తూ ముందుకు వెళుతూ ఉంటాయి.అలాంటి వ్యవసాయం అధిక దిగుబడులు సాధించడం కోసం భూములను ఫర్టిలైజర్,ఫెస్ట్ సీడ్స్,వివిధ రసాయన మందులను ఇష్టం వచ్చినట్లుగా వాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా రోగహీనంగా తయారు చేశారని,అలాంటి రోగ హీనమైన వ్యవస్థను కాపాడడానికే ఆర్గానిక్ ద్వారా ముందుకు వచ్చామని చెప్పారు.ప్రస్తుత కాలంలో అన్ని కల్తీల మాయవై ప్రజలు రకరకాల రోగాల బారిన పడుతున్నామని అలాంటి వాటిని వదిలించుకోవడానికే ఆర్గానిక్ వైపు అడుగులు వేస్తున్నామన్నారు.ఆర్గానిక్ ద్వారా పండిన పంటలు రైతులకు అధిక దిగుబడిని అందించడంతో పాటుగా ఆ ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ప్రజలు కూడా ఆరోగ్యంగా ఉంటారని ఎలాంటి రోగుల బారిన పడకుండా శక్తివంతంగా తయారవుతారు అన్నారు.అలాంటి సమాజ నిర్మాణం కోసమే ఆహోర్నిశలు శ్రమించి రైతులను చైతన్యం కలిగించడానికి కష్టపడుతున్నామన్నారు. మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ నియోజకవర్గం దంతాలపల్లి మండలంలోని రేఖ్య తండా,తూర్పు తండా,రాజ్యా తండా,దాట్ల,బీరిశెట్టి గూడెం లో గ్రామ గ్రామాన తిరుగుతూ రైతులకు అవగాహన కలిగించడం జరిగిందన్నారు.రైతుల నుండి కూడా విశేష స్పందన లభిస్తుందన్నారు.అలాగే చిన్నగూడూరు,దోర్నకల్,సీరోల్, నరసింహుల పేట,మరిపెడ,కురవి,నెల్లికుదురు మండలాలలో ఉన్న గ్రామాలు తిరుగుతూ రైతులకు భూసారం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.భూమిని లూస్ చేసి మట్టి కణాలు నీరు తాగేటట్టు చేస్తుందని దాని ద్వారా భూమి గుల్ల భారీ వేర్ల వ్యవస్థ బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. భూమి యొక్క ఆక్సిజన్ శాతాన్ని 200 పిపిఎం పైగా పెంచుతుందని, ఎరువులు సామర్థ్యవంతంగా సూక్ష్మ స్థితికి తీసుకువచ్చి సంగ్రహణ శక్తిని 99 శాతం పైగా మొక్కలు అందుకునేటట్టు చేస్తుందని తద్వారా మొక్క రోగ నిరోధక శక్తిని పెంచుకొని అధిక దిగుబడిని అందజేస్తుందన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రవేట్ ఆసుపత్రులు పని చేయాలి

చింతపల్లి, నవంబర్ 26 (నినాదం న్యూస్): ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రైవేటు ఆసుపత్రులు పనిచేయాలని డిఎంహెచ్ఓ.పుట్ల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గొడకొండ్ల లో ఉన్న లక్ష్మీ హాస్పిటల్ ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్, రోగులు ఉన్న వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న రోగుల తల్లిదండ్రులను ఆస్పత్రి పనితీరు పట్ల ఆయన అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ వద్ద ఆసుపత్రి వివరాలు, చికిత్సకు తీసుకునే చార్జీల వివరాలు తెలిపే బోర్డులను ఉంచాలని ఆయన ఆదేశించారు. ఎలాంటి అర్హత లేని వైద్యులు ఆసుపత్రుల్లో పని చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

### తెలంగాణ రాష్ట్రంలోనే వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని

# నెంబర్ వన్‌గా రూపొందించాలి




**మహేశ్వరం, నవంబర్ 26 (నినాదం న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని దేశంలో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రధానుల చేతుల మీదుగా 60 ఏళ్ల క్రితం ప్రారంభమైన విశ్వవిద్యాలయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. డిసెంబర్ లో జరగనున్న విశ్వవిద్యాలయం వజ్రోత్సవ ఉత్సవాలు (డైమండ్ జూబ్లీ) ఫ్లయర్, లోగో లనీ మంత్రి ఈ ఉదయం సైఫాబాద్ లో ఉన్న విశ్వవిద్యాలయం కమ్యూనిటీ సైన్స్ కళాశాలలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, తెలంగాణ ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి, పి జె పి ఏ యు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, విశ్వవిద్యాలయ అధికారులు, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. గతంలో విశ్వవిద్యాలయం సహా అనేక విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని తుమ్మల అన్నారు. చాలా ఏళ్ల తర్వాత వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి నియామకం జరిగిందని.. ఈ అవకాశాన్ని వినియోగించుకొని విశ్వవిద్యాలయాన్ని గతం కంటే భిన్నంగా తీర్చిదిద్దాలని సూచించారు. దేశంలోనే మన రాష్ట్రం వ్యవసాయ రంగంలో అగ్రగామిగా ఉందనీ, అలాగే విశ్వవిద్యాలయాన్ని నెంబర్ 1 స్థానానికి తీసుకెళ్లాలని తుమ్మల సూచించారు. డైమండ్ జూబ్లీ ఉత్సవాలని ఉపయోగించుకొని ఈ లక్ష్యాలని సాధించాలన్నారు. ముఖ్యమంత్రికి వ్యవసాయం అత్యంత ప్రాధాన్యత అంశం అని వివరించారు. అందుకే బడ్జెట్ లో వ్యవసాయానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. ఈ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు విశ్వవిద్యాలయం భవిష్యత్తుని నిర్ణయించేలా ఉండాలన్నారు. 60 ఏళ్ల విజయాల గురించి సంతృప్తి చెందకుండా భవిష్యత్ ప్రణాళికల్ని రూపొందించాలని సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి సలహాలు, ఆదేశాలు తీసుకొని ముందుకెళ్లాలన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా తోడుంటుందని అన్నారు. అదేవిధంగా ఈనెల 30న మహబూబ్ నగర్ లో రైతు సదస్సు ఉండనుందని.. 28 నుంచే ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకి ఆచరణలో ఉపయోగపడేలా ఈ ప్రదర్శనలు ఉండాలన్నారు. చిన్నారెడ్డి కోదండ రెడ్డిలు నిరంతరము రైతులు వ్యవసాయ రంగాల గురించే మాట్లాడుతారని వారి సేవలను వ్యవసాయ విశ్వవిద్యాలయం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్రాల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో వ్యవసాయ కళాశాలలను ప్రారంభించడానికి ముందే తమ ముందస్తు అనుమతి ఉండాలని ఐ సి ఏ ఆర్ ఈ మధ్య అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీ లకి లేఖ రాసిందని జానయ్య తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఈ విషయం గురించి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తానన్నారు. ప్రైవేట్ కళాశాల ప్రలోభాలకు గురికావద్దని ఉపకులపతి సూచించారు.

## రాజ్యాంగం ద్వారానే సుపరిపాలన

### చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్



**చౌటుప్పల్,నవంబరు26(నినాదంన్యూస్):** అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారానే అన్నివర్గాలకు సమాన హక్కులు, సుపరిపాలన అందుతుందని చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్ అన్నారు. భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహనికి సీఐ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పరిషత్ దాన్ని కులం కషంగా పరిశీలించి 1949 సంవత్సరం నవంబర్ 26 ఆమోదించిందని, 1950 జనవరి 26వ రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. నాటి నుంచి భారత గణతంత్ర దేశంగా మారిందని ఆయన అన్నారు.అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ కొరగొని లింగస్వామి,బోదుల నరసింహ,ఆరుట్ల యాదయ్య,బోదుల బిక్షపతి, పస్తం గంగ రాములు,ఉదరి గణేష్,దళిత సంఘాల నాయకులు బోయ లింగస్వామి,ఆరుట్ల లింగస్వామి, బోదుల రామచంద్ర,పురు శంకరయ్య, ఆరుట్ల నరేష్, ఉదరి రాకేష్, బోదుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత




**చౌటుప్పల్, నవంబరు26 (నినాదంన్యూస్):** గోవులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. మంగళవారం కొయ్యలగూడెం సంగం హోటల్ వద్ద పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా ఉన్న బొలెరో వాహనం తనిఖీ చేయగా అక్రమంగా గోవులను తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనాన్ని స్వాదీనం చేసుకొని అందులో ఉన్న 4 ఆవులు, 7 ఎద్దులను జియాగూడ గోషాలకు పంపించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**చౌటుప్పల్ నవంబర్ 26(నినాదం న్యూస్) :**తంగడి పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయులు రాజ్యాంగం సుపరిపాలన ఆమోద ముద్ర జరిగి నవంబర్ 26 వ తేదీకి 75 వసంతాలు పూర్తయినందుకు రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పిల్లలతో ప్రతిజ్ఞ చేయించి రాజ్యాంగం రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని తాము రానున్న రోజుల్లో కూడా రాజ్యాంగం కు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగం పైన అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ భార్గవి,డి వెంకటేశ్వర్ రావు, నరసింహ,అంతటి వెంకటేశం,రమాదేవి, టి.రమాదేవి, ప్రతిమ, యాదగిరి,గోపయ్య,లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ అమలు దినోత్సవ వేడుకలు



**చింతపల్లి, నవంబర్ 26 (నినాదం న్యూస్)** మండల కేంద్రంతో పాటు మండలంలోని వీటి నగర్, హరిజనాపురం, కురుమేడు, తక్కల్లపల్లి తదితర గ్రామాలలో రాజ్యాంగ అమలు దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కంబాలపల్లి శేఖర్ ,మాజీ అధ్యక్షుడు చెట్టుపల్లి చిరంజీవి, కంబాలపల్లి నర్సమ్మ, రామకృష్ణ , గ్రామ కార్యదర్శి ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషు, ఉపాధ్యాయులు ఉష, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి



**చింతపల్లి, నవంబర్ 26 (నినాదం న్యూస్)** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషిచేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ, మునుగోడు, నియోజకవర్గాల ఎమ్మెల్యేలు నేనావత్ బాలునాయక్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లు అన్నారు. మండలంలోని ధైర్యపురి తండలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం వారిరువురు కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మండలంలోని వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో నీటి వసతి, విద్యుత్ సదుపాయం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు చురుకుగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ జెడ్పీటీసీలు జంగిటి నరసింహ యాదవ్, హరిలాల్ నాయక్, మాస మంజుల భాస్కర్, మాజీ ఎంపీపీ రవి నాయక్, వైస్ ఎంపీపీలు ఎరుకల సైదమ్మ వెంకటయ్య గౌడ్, సరస్వతి శత్రుఘ్న రాజు, మాజీ సర్పంచులు అంగిరేకుల గోవర్ధన్, ముచ్చర్ల యాదగిరి, డి శ్రీనివాస్ యాదవ్, ఉప్పు శ్రీశైలం, కొప్పోల్ అశోక్ గౌడ్, ఎంపీడీవో సుజాత, పి ఆర్ డి ఈ జీవన్ సింగ్, ఆర్ డబ్ల్యూ ఎస్. ఏ ఈ.శేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సన్నదం కావాలి



**చౌటుప్పల్,నవంబరు26(నినాదంన్యూస్):** రాబోయే ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని మునిసిపల్ చైర్మన్ వేన్‌రెడ్డి రాజు కోరారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ 20 వార్డుల ముఖ్య కార్యకర్తల సమావేశం మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజు మాట్లాడుతూ రానున్న గ్రామ పంచాయతీ ,ఎంపీటీసీ ,జడ్పీటీసీ , మునిసిపల్ ఎన్నికలో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి వార్డుల వారీగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో మునుగోడు ఇంచార్జి పబ్బురాజుగౌడ్ ,మాజీ జడ్పీటీసీ చిలకూరి ప్రభాకర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి,మండల అధ్యక్షులు బోయ దేవేందర్ ,మున్సిపల్ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షులు తిరుపతి రవీందర్ ,కౌన్సిలర్లు బాబా షరీఫ్ ,కోయిడ సైదులు కోరుకొని లింగస్వామి, బండమీద మల్లేష్ ,ఉబ్బు వెంకటయ్య ,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ,బొడిగె బాలకృష్ణ ,సందగలల్ల సతీష్ ,మునిసిపల్ ప్రధాన కార్యదర్శి పందుల రాజేష్ గౌడ్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి ,మొగుదాల రమేష్ గౌడ్, బొబ్బిళ్ల మురళి, కేతరాజు అచ్చయ్య, బొంగు జంగయ్య గౌడ్ ,హన్నుబాయి, చింతల సాయిలు ,రమేష్, సుర్కంటి రాంరెడ్డి ,దేపరాజు ,చెరుకు లింగస్వామి ,ఎస్.కె జానీ బాబు, ఆవుల యేసు తదితరులు పాల్గొన్నారు.